నవతెలంగాణ

మహబూబ్‌నగర్

శనివారం | సెప్టెంబర్ 07, 2024 | www.navatelangana.com

మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి : సీఐటీయూ



నవతెలంగాణ -జడ్చర్ల

మున్సిపల్ కమిషనర్ రాజయ్యపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య శుక్రవారం జిల్లాకలెక్టర్ విజయేంధీర బోయికి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని, కార్మికులపై కక్ష సాధింపు చర్యలు,పాల్పడుతున్నాడని, అబద్దపు ప్రచారం చేస్తు బెదిరిస్తున్నాడని తెలిపారు. సమస్యల పరిష్కారానికి ముందుకు రాకపోగా తప్పుడు సమాచారాన్ని పై అధికారులకు ఇస్తూ కార్మికుల వేతనాలు కట్ చేస్తూ కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కార్మిక నాయకుని తొలగి ంచానని,కార్మికుల్ని కూడా విధుల నుంచి తొలగిస్తానని భయ పెడు తున్నారని తెలిపారు. జడ్చర్ల కమిషనర్ పై వేసిన జడ్పీ సీఈఓ గారి విచారణ కమిటీ అధికారి వచ్చిన రోజు కూడా కార్మికుల్ని భయపెడుతూ విచారణలో ఎవరు కూడా పాల్గొనవద్దని బెదిరించాడన్నారు. తక్షణమే ఆయనపై చర్యలు తీసుకొని కార్మికుల సమస్యల పరిష్కరించాలని కలెక్టర్‌కి వినతిపత్రం ఇచ్చామన్నారు.

అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల యందు అతిధి అధ్యాపకుల పోస్టుల భర్తీకై దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుకన్య తెలిపారు. హిస్టరీ, పొలిటికల్ సైన్స్, ఫిజిక్స్, ఉర్దూ, జువాలజీ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు 55శాతం మార్కులతో పీజీ సంబంధిత సబ్జెక్టులో ఎన్‌ఈటి లేదా ఎస్ ఈ టి లేదా పిహెచ్డి వంటి అదనపు అర్హతలు ఉన్నవాళ్లకి ప్రాధాన్యం ఉంటుందన్నారు.ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 11వ తారీఖున సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులను కాలేజీలో అందజేయాలి 12వ తారీకు ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలియజేశారు.

8న ఆసారే ముబారక్ ల ప్రదర్శన

- మౌలానా మొహసీన్ పాషా ఖాద్రీ

నవ తెలంగాణ మహబూబ్ నగర్



మిలాదున్నబీ వేడుకలను పురస్కరించుకొని ప్రతి ఏడాది మాదిరిగా జిల్లా కేంద్రం లోని హెచ్ఎన్ ఫంక్షన్ హాల్ లో ఈనెల 8న మహ్మద్ ప్రవక్త (స.అస) తన జీవితంలో వాడిన వస్తువులతో పాటు ఇతర అవులియల్లా, సాహిబిల వస్తువుల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఆలిండియా సున్నీ ఉల్మా మషాయక్ బోర్డు ప్రధాన కార్యదర్శి మౌలానా మొహసీన్ పాషా ఖాద్రీ వెల్లడించారు.జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మహ్మద్ ప్రవక్త (స. అస) మూయే ముబారక్, తజ్బీ, జుల్బె ముబారక్, కమ్లి ముబారక్ తో పాటు బీబీ ఫాతిమా, హజ్రత్ అలీ, హజ్రత్ ఇమామే హసన్, హజ్రత్ ఇమామే హుస్సేన్, హజ్రత్ అబూబకర్ సిద్ధిఖ్, హజ్రత్ ఉమరే ఫారుఖ్, హజ్రత్ ఉస్మానే ఘని, హజ్రత్ గౌసే ఆజంలకు చెందిన 140 వస్తువులను ప్రదర్శనలో ఉంచుతున్నట్లు తెలిపారు. ప్రజలు వీటిని తిలకించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జామీయ నిజామియాకు చెందిన ప్రొఫెసర్ ముఫ్తి ఖలీల్ అహ్మద్, ఖాజీ అబ్దుల్ హక్, రఫియోద్దీన్ ఫారుఖీ, మౌలానా సయ్యద్ అఖ్తర్ పాషా, మౌలానా ఖాజా సయ్యద్ అబుతురాబ్ షా ఖాద్రీ, మౌలానా ముజఫర్ హుస్సేన్ నక్షబంది, హిదాయతుల్లా ఖాద్రీ తదితరులు హాజరవుతారని తెలిపారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ అర్బన్ మండలం యుపిఎస్ దివిటిపల్లి పాఠశాల విద్యార్థులకు, ప్రముఖ దళిత నాయకుడు.ఆనందరావు గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు ప్రముఖ న్యాయవాది, విద్యాభిమాని,ఎస్ వినోద్ కుమార్ శుక్రవారం, విద్యార్థులకు నోట్ బుక్స్,పలకలు,రబ్బర్, పెన్సిల్, షాప్నర్, సామాగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోబ్రియ నాయక్ మాట్లాడుతూ ఆనందరావు 60 సంవత్సరాల క్రితం ఉద్యోగానికి రాజీనామా చేసి సమాజంలో అట్టడుగు వర్గాలైన, దళిత గిరిజన బలహీన వర్గాలకి, ఎంతో సేవ చేశారన్నారు. జిల్లా దళిత జాతుల సంఘం ఏర్పాటు చేసి, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో సాంఘిక, ఆర్థిక రాజకీయ అసమానతులపై రాజీలేని పోరాటం చేశారు. ఆరోజుల్లోనే ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజల కోసం సేవ చేయడం గర్వించదగ్గ విషయమని వారి సేవలను కొనియాడారు. తండ్రి బాటలోన ఆయన కుమా రుడు ఎస్ వినోద్ కుమార్, లాయరుగా, జిల్లా దళిత జాతుల సంఘం, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే, మా పాఠశాలలోని పేద విద్యార్థులకు 10 వేల రూపాయలు విలువ చేసే నోట్ బుక్స్, పలకలు, రబ్బరు పెన్సిళ్లు,తదితర సామాగ్రి, విద్యార్థులకు పంపిణి చేయడం జరిగిందన్నారు. పేద విద్యార్థుల పై ఉన్న అభిమానాన్ని సాటుకున్నారు. వారి సేవా గుణం ఇలాగే కొనసాగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, శాంతా టీచర్, వెంకటేశ్వర గౌడ్, రమాదేవి, లుడియా, ఏం కురుమయ్య,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ హన్వాడ

మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కథాలి కృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. కథాలి కృష్ణయ్య అంత్యక్రియల కోసం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి పది వేలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు పేట సత్యారెడ్డి జోగువాసు మల్లేష్, మాసయ్య, శ్రీనివాసులు,రామయ్య బుచ్చయ్య, కిష్టయ్య కార్యకర్తలు పాల్గొన్నారు



జర్నలిస్టుల పాత్ర మరువలేనిది

- నాగర్ కర్నూల్ జిల్లా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ హకీం రాజేష్.

నవ తెలంగాణ మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సమాజంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ హకీం రాజేష్ అన్నారు .శుక్రవారం ప్రపంచ జర్నలిస్టు డే సందర్భంగా జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య జర్నలిస్టులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షులు కందూరు లక్ష్మణ్ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ సమాజంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో వాసవి క్లబ్ ముందుందని వాటిని విస్తృతంగా ప్రచారం చేయడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిన అందకపోయినా 24 గంటలు ప్రజల కోసం పనిచేసే జర్నలిస్టులను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ, వాస రాఘవేందర్ ,డివి నారాయణ ,క్లబ్ కోశాధికారి నామ రాము, సభ్యులు రాజు ,జర్నలిస్టులు పాల్గొన్నారు.

కరువు నేలపై రిజర్వాయర్లు కరువు

- నీటిబొట్టు ఒడిసి పట్టే పథకాలు లేవు
- నెల రోజుల పాటు లక్షల క్యూసెక్కులు సముద్రం పాలు
- ఏకైక రిజర్వాయరు జూరాల
- అటకెక్కిన కల్వకుర్తి రిజర్వాయర్ల నిర్మాణం
- ఇన్ని నీళ్లున్నా ఖరీఫ్ పంటకే సాగునీరు
- ఆందోళనలో అన్నదాతలు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణ, తుంగభద్ర, బీమా వంటి ముఖ్యమైన నదులు ప్రవహిస్తున్నాయి. 15 రోజుల పాటు 8 లక్షల క్యూసెక్కుల నీరు శ్రీశైలం నుండి సాగర్‌లోకి పోయాయి.అధికారిక లెక్కల ప్రకారం వెయ్యి టీఎంసీలకు పైగానే నీరు జిల్లాకు వచ్చినట్లు తెలుస్తోంది.జిల్లాలో సరైన రిజర్వాయర్లు లేకపోవడం సాగునీటి సమస్య ఏర్పడింది. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో బాగంగా 40 చిన్న రిజర్వాయర్లు ఏర్పాటు చేయాలని రెండేళ్లక్రితం అధికారులు నివేదికలు పంపారు. రిజర్వాయర్ల నిర్మాణం కోసం అనుకూలమైన ప్రాంతాలను సైతం గుర్తించారు. అయినా...ఇప్పటి వరకు నిర్మాణాలను ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫమైయ్యారు.ఇప్పటి వరకు జిల్లాలో ఏడు రిజర్వాయర్లు ఉన్నాయి. కోయిల్‌సాగర్ 5.56 టీఎంసీలు సామర్థ్యంతో 35,600 ఎకరాలకు సాగు నీరు అందిస్తున్నారు. బీమాలో 9.11 టీఎంసీలతో 80900 ఎకరాలు, నెట్టెంపాడు రిజర్వాయరులో 10 టీఎంసీలు 1,20,000 ఎకరాలు బీమా 8.50 టీఎంసీలు 1.30 లక్షల ఎకరాలు, ఆర్డీఎస్ లో 6 టీఎంసీలు 55 వేల ఎకరాలు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో ఏర్పాటు చేసిన మూడు రిజర్వాయర్లలోయ మొత్తం 38.60 టీఎంసీలతో 3.10 లక్షల ఎకరాలు సాగు చేసే అవకాశాలు ఉనాక్నయి. ఉమ్మడి జిల్లాలో ప్రధాన నదులు మూడు ప్రవహిస్తున్నా... వరదల సమయంలో నీటిని నిల్వ చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం అవుతున్నారు. ఉమ్మడి జిల్లాలో 6675 చెరువులు ఉన్నాయి. ఇప్పుడున్న లిఫ్టుల ద్వారా చెరువులను నింపితే జిల్లాలో సాగు పెరగడంతో పాటు రెండు పంటలు సాగయ్యే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో సాగు నీటి వనరులు లేని ప్రాంతాలు అనేకం ఉన్నాయి. కల్వకుర్తి, తలకొండపల్లి, ఆమన్‌గల్, ముద్విన్ మండలాలకు సాగునీటి సౌకర్యం లేదు. ఇంకా లింగాల , బల్మూరు, అమ్రబాద్, పదర నల్లమల ఏజెన్సీ ప్రాంతంలో ఏడాదికి ఒక పండటం కూడా కష్టమే. బల్మూరు మండలం వీరమరాషిపల్లి గ్రామంలో 2600 ఎకరాల సాగు భూమి ఉంది. ఇక్కడ ఎటువంటి కాల్వలు, చెరువుల లేక ఏడాదికి ఒక పంట మాత్రమే సాగు అవుతోంది. నల్లమల ఏజెన్సీలో రుసూల్ చెరువును రిజర్వాయరుగా మార్చితే సుమారు 10 వేల ఎకరాలు సాగవుతోంది. పాలకులు స్పందించి ఈ రుసుల్ చెరువును మరమతు చేసి కాల్వ నీటిని వదలాలని పలు పార్టీలు ప్రజాసంఘాల వారు కోరుతున్నారు.

లక్షల క్యూసెక్కుల నీరు ఉమ్మడి పాలమూరు జిల్లా గుండా ప్రవహిస్తోంది. నేలల తరబడి నీరు జిల్లాను దాటి పక్కరాష్ట్రం గుండా సముద్రంలో కలుస్తున్నా... ఏడారిగా ఉన్న పాలమూరుకు రెండు పంటలకు సాగునీరు ఇవ్వలేని దయనీయ స్థితి.జిల్లాకు వరప్రదాయినిగా ఉన్న జూరాల తప్ప ఈ జిల్లాకు సాగు నీటి సౌకర్యం కల్గిన రిజర్వాయరు ఏదీ లేదు. శ్రీశైలం ఉన్నా అది ఉమ్మడి రాష్ట్రంలో మన వాటా ప్రకారమే తీసుకోవాల్సి ఉంది. అందుకే కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో బాగంగా రిజర్వాయర్లు ఏర్పాటు చేయాలని గతంలోనే రాష్ట ప్రభుత్వానికి నివేదికలు పంపారు. లక్షల క్యూసెక్కుల నీరు వృధాగా పోతున్న ఇక్కడ రిజర్వాయర్ల ఏర్పాటు విషయంలో పాలకులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు. దీంతో కరువు జిల్లా పాలమూరుకు ఒక ఖరీఫ్‌కు మాత్రమే సాగునీరు ఇచ్చే దయనీయ స్థితిలో ఉన్నారు. కొడంగల్ నారాయణపేట లిఫ్టుతో పాటు చిన్న రిజర్వాయర్లు ఏర్పాటు చేస్తే... జిల్లాలో రెండు పంటలకు సాగు నీరు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆదిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలు పార్టీలు, ప్రజా సంఘాల వారు కోరుతున్నారు.

కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పరిధిలో రిజర్వాయర్లు ఏర్పాటు చేయాలి



కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పరిధిలో రిజర్వాయర్లు నిర్మాణం చేయాలి. ఇక్కడ సారవంతమైన భూములు ఉన్నా... సాగు నీరు లేక ఏడాదికి ఒక పంట మాత్రమే సాగు అవుతోంది. చిన్న చెరువులను నీటితో నింపడమే గాక కొత్త వాటిని నిర్మాణం చేస్తే... ఏడాదికి రెండు పంటలు సాగు అవుతాయి. ముఖ్యంగా వేసవిలో ఆకు కూరలు, కూర గాయలు పండ్ల తోటల సాగుకు సాగు నీరు లబిస్తోంది. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం సాగునీటి సరఫరా కోసం రిజర్వాయర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

వర్ధం పర్వతాలు, నాగర్‌కర్నూల్ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

మహిళా శక్తి పథకం యూనిట్లు గుర్తించండి : కలెక్టర్

నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహిళా శక్తి పథకం కింద యూనిట్ల గుర్తింపును త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. అలాగే పట్టణ ప్రాంత మహిళా సంఘాలు ఇంకా బాగా పనిచేయవలసిన అవసరం ఉందని అన్నారు. శుక్రవారం ఆమె సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో మహబూబ్ నగర్, జడ్చర్ల, భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని పట్టణ ప్రాంత మహిళా సంఘాల కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. అన్ని విషయాలపట్ల మహిళా సంఘాలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.అంతర్గత రుణాలు, పొదుపు తదితర అంశాలపై దృష్టి సారించాలన్నారు. సంఘాలలో కొత్తవారిని సభ్యులు గా చేర్పించడం, ఎక్కువ గ్రూపులు ఏర్పాటు చేయడం వంటి వాటిపై సిఓలు,ఆర్పీలు శిక్షణ ఇవ్వాలని అన్నారు.మహిళా సంఘాలు ప్రత్యేకించి ఆర్పీలు పనితీరును మెరుగుపరుచుకోవాలని చెప్పారు. మహిళా శక్తి పథకం కింద ఎక్కువ యూనిట్ల ను గుర్తించకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా శక్తి పథకం కింద యూనిట్లు గుర్తించే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. వచ్చే సమావేశం నాటికి అన్ని విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండడమే కాకుండా, సంఘాలు చురుకుగా పని చేయాలని చెప్పారు. తరచూ సమావేశాలు నిర్వహించుకోవడమే కాకుండా, కొత్త కొత్త విషయాలను సభ్యులకు తెలియజేయాలని ,కొత్త సంఘాల ఏర్పాటుతోపాటు, శిక్షణ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తే పట్టణ ప్రాంత మహిళా సంఘాలు బలోపేతం అవుతాయని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మహబూబ్ నగర్ ,జడ్చర్ల, భూత్పూర్ మున్సిపల్ కమిషనర్లు మహేశ్వర్ రెడ్డి ,రాజయ్య, సురేందర్ రెడ్డి ,మెప్మా ఇంచార్జ్ పిడి సురేందర్ రెడ్డి, సీవోలు, ఆర్పీలు ఫెడరేషన్ సభ్యులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. మెప్మా పీడీ సురేందర్ రెడ్డి పట్టణ ప్రాంత మహిళా సంఘాలు, సభ్యులు, గ్రూపులు, అంశాలను వివరించారు.

మురికివాడల పిల్లలకు పౌష్టికాహారం అందించాలి : కలెక్టర్

నవ తెలంగాణ మహబూబ్ నగర్



గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంత మురికివాడలోని 5 సంవత్సరాలలోపు పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సము దాయం లోని సమావేశ మందిరంలో "పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషకాహార కార్యక్రమం" పై నిర్వహించిన వర్క్ షాప్ కు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 5సంవత్సరాల లోపు పిల్లలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, యుక్త వయసు బాలికలకు వివిధ రకాల పౌష్టికాహార కార్యక్రమాలను అమలు చేస్తున్నప్పటికీ నేటికి గ్రామీణ ప్రాంతాలలో 5 సంవత్సరాలలోపు పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారని అన్నారు. ముఖ్యంగా తీవ్ర ,అతి తీవ్ర పోషణ లోపం, బరువు తక్కువగా ఉండడం, వయసుకు తగిన బరువు లేకపోవడం వంటి కారణాలతో అనేకమంది చిన్నారులు ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిని తొలగించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం "పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషకాహార కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ,దీంట్లో భాగంగా 5 సంవత్సరాల లోపు పిల్లల పోషణ ,ఆరోగ్యం, పరిశుభ్రతలపై దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. పౌష్టికాహార లోపం కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ఆరోగ్యం, పౌష్టికాహారం 2 చాలా ముఖ్యమైనవి అని ప్రత్యేకించి మానవ జీవితంలో 5 సంవత్సరాలలోపు వయస్సు అత్యంత కీలకమైనదని, వారి భవిష్యత్తు ఆరోగ్యం పౌష్టికాహారం పైనే ఆధారపడి ఉందని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని వైద్య ఆరోగశాఖ, ఐసీడీఎస్ లు సమన్వయంతో పనిచేసి పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న పిల్లలకు పౌష్టికాహారం, ఆరోగ్యాన్ని అందించాల్సిన అవసరముందన్నారు. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంత మురికివాడలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న ఆరోగ్యలక్ష్మి, పౌష్టికాహార కార్యక్రమాన్ని చూసి ఇతర రాష్ట్రాల్లో సైతం అమలు చేస్తున్నారని తెలిపారు .రాష్ట్రంలో అమలు చేస్తున్న బాలామృతం చిన్నపిల్లలకు మంచి పౌష్టికాహారం అందిస్తుందన్నారు. ప్రతినెల మొదటి తేదీన తీవ్ర, అతితీవ్ర పోషన లోపంతో బాధపడుతున్న వారు ,అలాగే బరువు తక్కువ, వయసుకు తగిన బరువు లేకుండా ఉన్న పిల్లల బరువు పెరుగుదలను పర్యవేక్షించాలని ,వారి బరువులను క్రమం తప్పకుండా రికార్డు చేయాలని అన్నారు. వచ్చే నెల నుండి జిల్లా,మండల స్థాయి అధికారులు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లల పెరుగుదల నమోదు సక్రమంగా జరుగుతున్నది లేనిది పర్యవేక్షించాలని చెప్పారు. అంతేకాక వారి వివరాలను రికార్డు చేస్తున్నది లేనిది దగ్గరుండి పరిశీలించాలన్నారు.అతి తీవ్ర పోషణ లోపంతో బాధపడే పిల్లల ఇంటికి వెళ్లి వారి పౌష్టి కాహారం తనిఖీ చేయాలని, వారు పౌష్టికాహారం వాడుతున్నది, లేనిది పరిశీలించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పౌష్టికాహారం పై రూపొం దించిన గోడ పత్రికను విడుదల చేశారు.జిల్లా సంక్షేమ అధికారి జరీనా బేగం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పద్మ మాట్లాడగా,రాష్ట్ర శిశుసంక్షేమ శాఖ కన్సల్టెంట్ రాహుల్ "పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషకార కార్యక్రమం "పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా ప్రోగ్రాం అధికారి పద్మజ, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ తదితరులు హాజరయ్యారు.

మట్టి వినాయకులకు పూజ చేయండి



పర్యావరణ పరిరక్షణతో పాటు, వాతావరణ సమతుల్యానికి ప్రతి ఒక్కరు మట్టితో చేసిన వినాయకులనే వినియోగించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పిలుపునిచ్చారు. జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టితో తయారు చేసిన సుమారు 2500 మట్టి గణపతులను శుక్రవారం ఆమె సమీకృత జిల్లా అధికారుల కార్యా లయ భవన సముదాయంలో సిబ్బందికి, కార్యాల యానికి వచ్చిన వారికి పంపిణీ చేశారు.వినాయక చవితి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ,రంగులతో తయారు చేసిన విగ్రహాలను వాడడం వల్ల వాతావరణం కలుషితం అవుతుందని, అంతేకాక నిమ జ్జనం చేసినప్పుడు నీరు సైతం కలుషి తమవు తుందన్నారు. ఇది హాని కలిగిస్తుందని ,అందు వల్ల ఈ వినాయక చవితికి ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను వాడాలని కోరారు. దీనివల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు ,సహజ సిద్ధంగా తయారు చేసినది అయినందున మట్టి నీటిలో సులభంగా కరిగిపోతుందని, జల కాలుష్యం వంటివి కలువని తెలిపారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిని ఇందిర ,కలెక్టర్ కార్యాలయ శంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ప్రభుత్వ మహిళా డిగ్రీ అండ్ పి.జి కళాశాల (అటానమస్)లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను . తెలుగు 3, హిందీ 1,ఉర్దూ 1, కామర్స్1,ఫిజిక్స్ 1,అప్లైడ్ న్యూట్రిషన్ 1, హిస్టరీ 3, పొలిటికల్ సైన్స్1, జూవాలజి 2, కంప్యూటర్ సైన్స్/అప్లికేషన్ 1 , బోటనీ 1 , మ్యాథమెటిక్స్1, సబ్జెక్టులలో అతిథి అధ్యాపకుల(గెస్ట్ ఫ్యాకల్టీ) కొరకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ . వి.రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. అభ్యర్థులు పీజీ (పోస్ట్ గ్రాడ్యుయేషన్) లో సంబంధిత సబ్జెక్టులో 55శాతం మార్కులు , ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50శాతం మార్కులతో ఉత్తీర్ణత పొంది ఉండాలి. నెట్/ స్లెట్/ సెట్/పి హెచ్ డి , ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది. పై సబ్జెక్టులకు దరఖాస్తు చేసుకునేవారు, అన్ని సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో 10 .09.2024 మంగళవారం సాయంత్రం నాలుగు గంటల లోపు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల మహబూబ్ నగర్ లో దరఖాస్తు చేసుకోవాలి. సైన్స్ డిగ్రీ కళాశాల, మహబూబ్ నగర్‌లో ఇంటర్వ్యూ (మౌఖిక పరీక్ష) హాజరు కావాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి రాజేంద్ర ప్రసాద్ తెలిశారు.

రాంపూర్‌లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

నవ తెలంగాణ -మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వర్షకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం లిరాంపూర్ గ్రామంలో శుక్రవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు.డాక్టర్ అఖిల్ డాక్టర్అనిల్,కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 243 మందికి డెంగ్యూ, మలేరియా టైఫాయిడ్, బీపీ, షుగర్ ,జలుబు, దగ్గు ,వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన వారికి మందులు అందజేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, గ్రామ మాజీ ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి మాజీ ఎంపీటీసీ యాదయ్య, జ్యోతయ్య,మాజీ సర్పంచ్ యాదయ్య మాజీ టెంపుల్ చైర్మన్ శ్రీశైలం యాదవ్ ,జనయ్య మనోహర్, ఆంజనేయులు, అంజనేయులు, రాఘవేందర్ గౌడ్, యాదయ్య, సుధాకర్, శేఖర్, కుమార్, బోదాసు నరసింహ, సుభద్ర, వీరన్న పల్లి ఆనంద్, శివ, రాఘవేందర్, పత్రిక మిత్రులు ఏఎన్ఎం ఆశా వర్కర్లు పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలి

- అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ మస్జిద్ ఆవరణంలో వక్ఫ్ బిల్లు - 2024 వెనక్కి తీసుకోవాలని, ప్రజలకు బార్ కోడ్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు జహంగీర్ బాబా మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని కోరుతూ న్యూఢిల్లీ లోని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ జాయింట్ సెక్రెటరీ మెయిల్ ద్వారా వినతి పత్రం పంపించినట్లు తెలిపారు. సొసైటీ అధ్యక్షుడు లోక్ సభలో కొత్తగా ప్రతిపాదించిన వక్ఫ్ సవరణ బిల్లు ద్వారా వక్ఫ్ ఆస్తులను రక్షణ పేరుతో కుట్ర అని పేర్కొన్నారు. ఈ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 26 కి నేరుగా విరుద్ధంగా ఉందని, వక్ఫ్ బోర్డ్‌కు చట్టబద్ధమైన అధికారాలు , కమిషనరేట్ హోదా కల్పించాలని కోరారు. అక్రమంగా కొనుగోలుచేసిన,లీజుకు తీసుకున్న వారిపై కఠినమైన చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని కోరారు. విక్రయించిన ఆస్తుల రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని, వక్ఫ్ఆస్తులను కబ్జాదారుల నుంచి వక్ఫ్ బోర్డ్ కి అప్పగించాలన్నారు. 1947 కి ముందు దేశంలో ఉన్న అన్ని వక్ఫ్ఆస్తుల వివరాలు డిజిటల్ వెబ్‌సైడ్ లో పెట్టాలని , 1947 ముందు ఉన్న వక్ఫ్ ఆస్తులన్నిటిని వక్ఫ్ బోర్డ్ కు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రైల్వే స్టేషన్ సమీపంలోని మసీద్ ఖతీబ్ మౌలానా గులాం మొహమ్మద్ , సొసైటీ సెక్రటరీ మొహమ్మద్ యాకూబ్,షేక్ మహమూద్.అసద్ ,మహబూబ్అలీ,జవాద్ పాల్గొన్నారు.

గణేష్ మండపాల నిర్వాహకులు పేర్లు నమోదు చేసుకోవాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



గణేష్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలని జిల్లా ఎస్పీ..డి.జానకి ఒక ప్రకటనలో తెలిపారు. అప్లికేషన్ నమోదు చేయుటకు వాడవసిన లింక్ %https:// policep ortal.tspolice. gov.in/ index. htm% పోలీసు శాఖ వారు రూపొంది ంచిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్‌లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ, మండపంనకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొం దించిందన్నారు.ఈ యొక్క సమాచారం ద్వారా భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులు వుగా ఉంటుందన్నారు. ఆన్‌లైన్ ఇన్ఫర్మేషన్ కు ఎటువంటి రుసుము లేదని జిల్లా ఎస్పీ తెలిపారు. వినాయక మండపాల ఏర్పాటుకు పోలీస్ వారి సూచనలు సామాజిక మాధ్యమాలలోవచ్చే ఎలాంటి రూమర్స్, వదం తులను నమ్మకూడదు ఎవ్వరికైన ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా 100 కి కానీ జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712659360లి సమాచారం అందించాలని సూచించారు. ఈ పండుగను అందరం శాంతి యుతంగా నిర్వహించు కోవాలని కోరారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ -హన్వాడ

మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కథాలి కృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. అంత్యక్రియల ఖర్చులకోసం మాజీ జెడ్పిటిసి బోడ నరేందర్ తన అనుచరుల ద్వారా 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నీరట్ శ్రీనివాసులు ,పేట నారాయణరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ ,పురుషోత్తం, యువకులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా జూపల్లి అరుణ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - వీపనగండ్ల



రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రత్నగిరి ఫౌండేషన్ చైర్మన్ జూపల్లి అరుణ్ జన్మదిన వేడుకలను చిన్నంబాయి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పెబ్బేటి రామచంద్రారెడ్డి, కృష్ణ ప్రసాద్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదన్న యాదవ్, కొప్పునూరు మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్, చిన్నంబాయి మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు తేజ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డేమాన్ బిచ్చన్న పాల్గొన్నారు

30 వరకు శాఖా మహాసభలు పూర్తి చేయాలి



వనపర్తి : సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి 30వ తేదీ వరకు భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ మార్క్సిస్టు శాఖ మహాసభలు పూర్తి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డి జబ్బార్ ఒక ప్రకట నలో పేర్కొన్నారు.గత మూడు సంవత్సరాలగా చేసిన అందోళన, పోరాటాలు, భవిష్యత్ కర్తవ్యాలు నిర్దేశించుకుని శాఖ మహాసభలు జయప్రదంగా నిర్వహిం చాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ పిలుపునిస్తుందని పేర్కొన్నారు. శాఖ మహాసభలు పూర్తయిన వెంటనే అక్టోబ ర్లో మండల మహాసభలు, నవంబర్ 9,10 తేదీల్లో పార్టీ జిల్లా మహాసభలు వీపనగండ్ల మండల కేంద్రంలో నిర్వహించాలని పార్టీ జిల్లా కమిటీ నిర్ణయించిందన్నారు. ఈ మహాసభలను జయప్రదం చేయడానికి సెప్టెంబర్ 14వ తేదీన వీపనగండ్ల మండల కేంద్రంలో ఆహ్వాన సంఘం ఏర్పాటుకు వీపనగండ్ల మండల పార్టీ కమిటీ నిర్ణయించిందన్నారు.ఈ ఆహ్వాన సంఘం సమావేశానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ హాజరవుతారని తెలిపారు. ఈ ఆహ్వాన సంఘానికి జిల్లా మండల ప్రజా సంఘాల సభ్యులు కార్యకర్తలు పాల్గొని ఆహ్వాన సంఘం సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ప్రజా సమస్యలపై పోరాటాలు : సీపీఐ(ఎం)

నవతెలంగాణ - వీపనగండ్ల



ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి అన్నారు.మండల పరిధిలోని సంగినేనిపల్లి, శాఖ మహాసభ వీపనగండ్ల రెండవ శాఖ మహాసభలు నిర్వహించారు. సంగినేనిపల్లి గ్రామ నూతన శాఖ కార్యదర్శిగా ఎస్ రాముడు, వీపనగండ్ల రెండవ శాఖ కార్యదర్శిగా నక్క ఈశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన వారు ఆ గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై దిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మురళి మండల కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ ఆర్ మౌలాలి నాయకులు రామచంద్ర గౌడ్ రామకృష్ణ ,నవీన్ ,రాముడు తదితరులు పాల్గొన్నారు

చట్టాలు, హెల్ప్ లైన్‌ల పై అవగాహన

నవతెలంగాణ - వనపర్తి

విద్యార్థులకు అవసరమైన చట్టాలు హెల్ప్ లైన్లు విధానాలపై కాకతీయ హైస్కూల్ విద్యార్థులకు వనపర్తి జిల్లా మహిళా సాధికారత కేంద్రం జండెర్ స్పెషలిస్ట్ శ్రీవాణి, సలోమి లు కాకతీయ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు.మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలు ఫోక్సో చట్టం - 2012 పై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ హెల్ప్ లైన్ 1098, 100, 181, 14567, 1930 నెంబర్స్ పై అవగాహన కల్పించారు. వివిధ శాఖల నుండి భరోసా సెంటర్ కౌన్సిలర్ నాగలక్ష్మి, రాణి,షీటీం నుండి పోలీస్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, కృష్ణ విద్యార్థులకు చాలా అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

సరళ సాగర్ లో 3.. రామన్‌పాడ్ ..10 గేట్లు ఎత్తివేత

- నిలిచిపోయిన రాకపోకలు...
- చర్యలు చేపట్టిన అధికారులు....



నవతెలంగాణ - మదనాపురం

ఆటోమేటిక్ సైఫన్ సిస్టం కలిగిన మదనాపురం మండలంలోని సరళసాగర్ ప్రాజెక్ట్,కొత్తకోట మండలంలోని శంకర సముద్రం శుక్రవారం నాడు విజృంబించింది.రెండు ఉడ్స్, మెయిన్ ప్రైమరీ సైఫన్ మానవ ప్రమేయం లేకుండా సరళ సాగర్ లో తెరుచుకున్నాయి.ఎడతెరిపి లేని వర్షాల వల్ల ఎగువ నుంచి వచ్చే నీరు ప్రాజెక్టు లోకి రావడంతో నీటి మట్టం పెరిగి సైఫన్స్ తెరుచుకున్నాయి.అటూ సరళ సాగర్ నీరు,ఇటు శంకర సముద్రం నీరు దిగువకు వెళ్లి రామన్ పాడ్ జలాశయంలో కలిశాయి. నిండు కుండలా మారిన రామన్ పాడ్ ప్రాజెక్ట్ లోని 10 గేట్లను ఎత్తివేసినట్లు జేఈ రనీల్ రెడ్డి తెలిపారు.అందువల్లే గేట్లను ఎత్తివేసి దిగువకు నీటిని వదిలినట్లు ఆయన వెల్లడించారు.అదేవిధంగా కోయిల్ సాగర్ నుండి వచ్చే నీటి వల్ల దుప్పల్లి ఊక చెట్టు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది.మదనాపురం నుండి కొత్తపల్లి వైపుగా వెళ్లే దారిలో ఉన్న మారెడిపల్లి వాగుపై నీటి ఉధృతి ఎక్కువ కావడంతో ప్రధాన రహదారి గత కొన్ని రోజులుగా మూసి వేయబడింది.దీంతో కొత్తకోట,వనపర్తి,ఆత్మకూర్,రాయచూర్ వైపు వెళ్లే వాహనాలు ఎక్కడిక్కడ నిలిచిపోయాయి.నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో ప్రయాణికులు, రవాణా దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దంతనూర్,శంకరమ్మ పేట గ్రామ మధ్యలో ఉన్న ఊక చెట్టు వాగుపై నీరు వెళ్లడంతో రహదారి బంద్ అయినట్లు స్థానికులు వెల్లడించారు.రామన్ పాడ్ ప్రాజెక్టులో జాలరులు ఉపయోగించిన చేపల వలలు కొట్టుకుపోయాయి అని అధికారులకు మత్స్యకారులు పిర్యాదు చేశారు.ఒక్కసారిగా గేట్లను తెరవడంతో అవాక్కయిన జాలరులు భయభ్రాంతులతో బయట పడ్డారన్నారు. వారు ఉపయోగించే మూడు టన్నుల వలలు వరదలో కొట్టుకపోయాయని అవేదన వ్యక్తం చేశారు.మత్స్యకార నాయకులు వాకిట సత్యం అధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

గోపాల్ దీన్నే లో వైద్య శిబిరం

వీపనగండ్ల : మండల పరిధిలోని గోపాల్దిన్నె గ్రామంలో మండల ప్రాథమిక వైద్య బృందం ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలో ఫీవర్ సర్వే, రక్త పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ రాజా శేఖర్ మాట్లాడుతూ గ్రామంలో జ్వరాలు రావడంతో ముందస్తుగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి నిర్ధారించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేత, హెచ్ ఈవో కేశవులు హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎమ్ లు , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శిగా మణివర్ధన్

మదనాపురం : మండలంలోని అజ్జకోలు గ్రామ సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శిగా మణివర్ధన్ ఎంపికయ్యారు.శుక్రవారం ఆ పార్టీ శాఖ సభ్యుల ందరూ కలిసి ఆయనను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు.ఈ సందర్భంగా మణివర్ధన్ మాట్లాడారు.అందరూ నమ్మకముంచి పార్టీ గ్రామ కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల శ్రేయస్సుకు జిల్లా,మండల ఆదేశాలతో ముందుకు కొనసాగి అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తానని సూచించారు.

వాటర్ ట్యాంక్ ను వినియోగంలోకి తీసుకురావాలి

పెబ్బేరు : మున్సిపాలిటీలోని పదో వార్డులోని వాటర్ ట్యాంక్ ను వినియోగంలోకి తీసుకురావాలని వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం మహబూబ్ నగర్ లోని పబ్లిక్ హెల్త్ ఈ.ఈ విజయ్ భాస్కర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 1. 50 లక్షల సామ్యర్థం గల వాటర్ ట్యాంకు గత 1997వ సంవత్సరంలో నిర్మించారు. దాదాపు 5 వార్డులకు తాగునీరు సరఫరా అవుతుందన్నారు. ఈ వాటర్ ట్యాంక్ నీటి లీకేజ్ తో పాటు రెండు ఫీల్డర్లు మాత్రమే పగల్లు వచ్చి ప్రమాదపరితంగా ఉంది. తమరు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ వాటర్ ట్యాంక్ ను పరిశీలించి తగు చర్య తీసుకోవాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు ఇంచార్జి బురమోని రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి మహిళకు సరైన వైద్యం అందించాలి : ఐద్వా

నవతెలంగాణ వనపర్తి

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో అత్యాచారానికి గురైన ఒక ఆదివాసీ మహిళకు సరైన వైద్యం అందించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు గద్వాల సాయి లీల శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాధిత మహిళకు కేవలం లక్ష రూపాయల పరిహారం ఇచ్చి చేతులు దులుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. జైనూర్‌లో తక్షణమే శాంతి నెలకొనేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత మహిళకు మెరుగైన వైద్యం అందించి, నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూడాలన్నారు. అల్లర్లలో ఇళ్లు, షాపులు కోల్పోయినవారికి సాయంగా నిలవాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల రక్షణ కోసం చట్టాలను కఠినంగా అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో పూర్తిస్థాయి హోం మంత్రి లేకుండానే తొమ్మిది నెలలుగా రాష్ట్రాన్ని నడపడం వల్లనే తరచూ ఇటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు.

కలెక్టర్ సుడిగాలి పర్యటన





నవతెలంగాణ : వనపర్తి

పరిసర ప్రాంతాల్లో నిలువ నీరు ఉండకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఉదయం నుండి పెద్దమందడి మండలంలోని జంగమాయ పల్లి, ఘనపూర్ మండలంలోనీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, గనప సముద్రం రిజర్వాయర్, కర్నెతాండా, గోపాలపేట మండలంలో పర్యటించారు.వ్యవసాయ రుణ మాఫీ కానీ రైతులు దరఖాస్తులు చేసుకోండి.పెద్దమందడి మండలంలోని జంగమాయ పల్లి గ్రామంలో వ్యవసాయ రుణమాఫీ కానీ రైతుల నుండి వచ్చిన వ్యవసాయ శాఖ అధికారులు దరఖాస్తులు తీసుకొని ఆన్లైన్ దరఖాస్తు చేస్తున్న సందర్భంగా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతులతో మాట్లాడిన కలక్టర్ రైతులు ఆందోళన పడవద్దని వ్యవసాయ శాఖ అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో అర్హులైన 25 మంది రైతులకు రుణ మాఫీ కావాల్సి ఉందని వ్యవసాయ అధికారి కలక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.అన్ని కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో పారిశుధ్య పనులు చేయించాలనీ జి.సి.డి. ఒ శుభలక్ష్మీని కలక్టర్ ఆదేశించారు. ఘనపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఒక డెంగ్యూ కేసు నమోదు అయిన నేపథ్యంలో కలక్టర్ విద్యాలయాన్ని సందర్శించారు. డెంగ్యూ నమోదు కావడానికి గల కారణాలను వైద్య సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. పరిసర ప్రాంతాలలో శుభ్రత చేయించాలని, నిలువ నీరు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ఎందుకు వస్తాయి అనేది విద్యార్థులకు అవగాహన కల్పించారు.గణప సముద్రం రిజర్వాయర్ భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలి గణప సముద్రం రిజర్వాయర్ భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ముందుగా సర్వే చేసిన భూమికి పెగ్మార్కింగ్ పూర్తి చేయాలని , అవార్డు పాస్ చేసి ఇరిగేషన్ అధికారులకు స్థలం అప్పగించాలని సూచించారు. అనంతరం కర్నెతాండ సందర్శించి అక్కడ నిర్మిస్తున్న వృద్ధాశ్రమ భవనం, నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. గ్రామ పంచాయతీ భవనానికి విద్యుత్, దర్వాజలు త్వరగా అమర్చి పనులు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ సహాయ ఇంజనీర్ ను ఆదేశించారు.జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, ప్రత్యేక అధికారి సుధీర్ రెడ్డి, జి.సి.డి. ఒ శుభలక్ష్మి, ఘనపూర్ తహసిల్దార్ పాండు, ఎంపిఓ తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

జాతీయ విపత్తుగా ప్రకటించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్

నవతెలంగాణ - మదనాపురం



తెలంగాణ రాష్ట్రంలో వచ్చిన వరదల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ప్రాణ ఆస్తి నష్టం జరిగాయనీ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం మదనా పురం మండలంలోని అజ్జకొలు గ్రామంలో నాయ కులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లా డారు. తెలంగాణను కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.వరదలు వచ్చిన వెంటనే గుజరాత్ కు ఆగ మేఘాల మీద కేంద్ర బృందాన్ని పంపిదని అదే న్యాయం మిగతా రాష్ట్రాలకు ఎందుకు చేయడం లేదని వాపోయారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఒకరకమైన న్యాయం, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలకు ఇంకొక న్యాయం చేయడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రం నుండి 8 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ కేంద్ర నాయకత్వాన్ని నిలదీసి ఎందుకు నిధులు తీసుకరావడం లేదో అర్థం కావడం లేదన్నారు. అకాల వర్షాల వల్ల రైతాంగం పంటలను నష్టపోయిందన్నారు. ప్రతి ఎకరాకు 25 వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా వర్షాల వల్ల మరణించిన వారికీ 50 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియ చెల్లించాలని కూలిపోయిన ఇళ్లకు చనిపోయిన పశువులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలన్నారు. సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయని ప్రభుత్వ ఆస్పత్రులల్లో పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది ,మందులు అందుబాటులో లేకపోవడం వల్ల వీరు ప్రైవేటు ఆస్పత్రులలో ఆసుపత్రులను ఆశ్రస్తున్నారని తెలిపారు. ఇదే అదనంగా ప్రయివేట్ ఆస్పత్రులలో విచ్చలవిడిగా రోగుల నుండి డబ్బులను వసూలు చేస్తున్నాయని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల లోని అపరిశుభ్ర వాతావరణం కలుషిత తాగునీటి వల్ల పూర్తిస్థాయిలో డ్రైనేజీల నిర్మాణం చేపట్టక పోవడం వల్ల పారిశుధ్యం లోపించి ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారని తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే దీనిని హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి ప్రత్యేక నిధులు నియామకాల ద్వారా శాశ్వత పరిష్కారం చూపాలని వెల్లడించారు. రాష్ట్రం లో గురుకుల పాఠశాలల ప్రారంభ మైనప్పటి నుండి వారి సేవలను వినియో గించుకొని వారినీ అర్థాం తరంగా తొలగించడం సరికాదన్నారు. తక్షణమే వారిని విధులలోకి తీసు కోవాలని సూచించారు. జిల్లాలో ప్రధాన ప్రాజెక్టులు రిజర్వా యర్ల కింద ధ్వంసం ఐనా ,కాలువలకు మరమ్మ తులు చేపట్టాలని ఇలా జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలో వర్షాల వల్ల నష్టపోయిన బాధి తులను తక్షణమే జిల్లా అధికార యంత్రాంగం పరామర్శించారు. సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వెంకట్ రాములు, నాయకులు విష్ణు,చెన్నయ్య, వెంకటేష్, మనివర్ధన్,చిరంజీవి, మాసన్న, తదితరులు పాల్గొన్నారు.

మాభూమి మాకు అప్పగించాలని వినతి



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో గల సర్వే నంబర్ 221లో 3.6 గుంటల భూమి కబ్జాకు గురైనదని, కావున అట్టి భూమి సర్వే చేసి పట్టాదారులకు అప్పజెప్పాలని బాధితులు మండల తహసీల్దార్ రాజుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బాదితులు దండురామకృష్ణ,శ్రీనివాసులు, మాట్లాడుతూ.. గ్రామ శివారులోనే సర్వేనంబర్ 221 నందు 3.06 గుంటలలో భూమిని గత 30సంవత్సరాలుగా పట్టాదారులుగా ఉన్న భూమిపై మేము ఉన్నామన్నారు. కానీ సర్వేనెంబర్ 221 పై పట్టణానికి చెందిన మాజీ సర్పంచ్ మా పొలాలను కబ్జాచేసి చేసి మమ్ములను రానివ్వకుండా అటువైపు వెళ్లే వారిని భయభ్రాంతులను గురి చేస్తున్నాడని తెలిపారు. కావున ఇట్టి భూమిని సర్వే చేసి పట్టాదారులకు భూమి అప్పగించాలని వారు కోరారు. కార్యక్రమంలో దండు భగవంతు, దండు లక్ష్మి, చెట్ల శ్రీనివాసులు, చెట్ల చంద్రన్న, చెట్ల వెంకటన్న, చెట్ల రవి, పాల్గొన్నారు.


నాయి బ్రాహ్మణ సేవాసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను శుక్రవారం ఎన్నుకున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి అశ్విని నందకుమార్, ప్రచార కార్యదర్శి పాండు ఆధ్వర్యంలో సంఘం ఎన్నికలను నిర్వహించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని రాంనగర్ రామాలయంలో వనపర్తి పట్టణ నాయి బ్రాహ్మణ సభ్యులు 225 మందికి గానూ 164 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో వనపర్తి పట్టణ నాయి బ్రాహ్మణసేవా సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఎన్నికలలో అశ్విని చంద్రకుమార్, పసుపుల బీచుపల్లి పై 155 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా వేముగడ్డ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ వనపర్తి పట్టణంలోని నాయి బ్రాహ్మణ సమస్యలపై కృషి చేస్తామని ఈ సందర్భంగా సభ్యులకు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రకటన అనంతరం విజయం సాధించిన వారిని ఎన్నికల అధికారులు జిల్లా అధ్యక్షులు అశ్విని రమేష్, ప్రధాన కార్యదర్శి చింతకుంట నాగరాజ్ ఎన్నిక నియామక పత్రాలు అందజేసి సన్మానించారు.

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పెండింగ్ పనులను పూర్తి చేయాలి

- మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ - వనపర్తి

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పెండింగ్ పనులను వెంటనే చేపట్టాలని, తద్వారా పూర్తి చేసి రాష్ట్ర రైతాంగానికి న్యాయం చేయాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను పడావు పెడతారా..? అని ప్రశ్నించారు. తొమ్మిది నెలలుగా పనులు నిలిచిపోయాయని తెలిపారు. పాలమూరు బిడ్డనని చెప్పుకునే రేవంత్ సీఎంగా ఉన్నా 9 నెలలలో ఒక్కసారి కూడా ఇటువైపు కన్నెత్తి చూడలేదని విమర్శించారు. సాగునీటి శాఖా మంత్రి ఒక్కసారి కూడా సమీక్ష చేయలేదని ఎద్దేవా చేశారు. ఈ ఏడాది జూరాలకు భారీ వరద నీరు వచ్చిందన్నారు.అత్యధికంగా 3.88 లక్షల ఇన్ ఫ్లో వస్తుందన్నారు.50 రోజులలో 732 టీఎంసీల వరద వచ్చిందని తెలిపారు. ఇక్కడ వడిసిపట్టింది 22 టీఎంసీలు మాత్రమేనని తెలిపారు. శ్రీశైలం, సాగర్ తర్వాత మిగతావన్నీ సముద్రం పాలు అయ్యాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కల్వకుర్తి ఎత్తిపోతల కింద నిర్మించాల్సిన రిజర్వాయర్లను ఉద్దేశ పూర్వకంగా పక్కన పెట్టారని విమర్శించారు. 3.50 లక్షల ఆయకట్టుకు కేవలం 3.90 టీఎంసీల ఎల్లూరు, జొన్నలబొగుడ, గుడిపల్లి రిజర్వాయర్లను మాత్రమే నిర్మించారన్నారు. అప్పటికే ఉన్న సింగోటం చెరువును దీనికోసం వినియోగిస్తున్నారన్నారు. అప్పట్లోనే రిజర్వాయర్లు నిర్మించి ఉంటే భారీ వరదలు వచ్చిన ఇలాంటి సమయంలో నీళ్లు నింపుకునే అవకాశం ఉండేదన్నారు. కేసీఆర్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల కింద నార్లాపూర్ 8.51, ఏదుల 6.55, వట్టెం 16.74, కరివెన 15.34, ఉదండాపూర్ 16.03 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్లను రికార్డు సమయంలో కోర్టు కేసులు, ఏపీ కుట్రలు, కాంగ్రెస్ కుట్రలను చేధించి నిర్మించారన్నారు. ఎన్నికలకు ముందే నార్లాపూర్ లో ఒక పంపును కూడా ప్రారంభించారని గుర్తు చేశారు.

విద్యా ,వైద్యంపై ప్రత్యేక చొరవ చూపాలి : ధర్మ సమాజ పార్టీ

నవతెలంగాణ - వనపర్తి రూరల్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలపై విద్య వైద్యంపై ప్రత్యేక చొరవ తీసుకొని వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సుర భికి ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు వీరపాక రామకృష్ణ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని వివిధ మండలాలలో గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సరైనటువంటి వసతులు లేవని వీటిపై మండలంలో గ్రామాలలో సందర్శించి ఆ సమస్యలను గుర్తించడం జరిగిందని 1వ తరగతి నుంచి 10బోధించే అధ్యాపకులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వారికి కంప్యూటర్ ల్యాబ్ సైన్సు ల్యాబ్ అగ్రికల్చర్ ల్యాబ్ తో కూడిన విద్యను అందించాలని అదే విధంగా మధ్యాహ్నం భోజనంలో పిల్లల బరువు తగ్గట్టుగా పౌష్టికాహా రం అందించాలని సురక్షితమైన తాగునీటిని ప్రతి పాఠశాల లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వ పాఠశాలలో టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ ను నియ మించాలన్నారు. రోగులకు అందుబాటులో 24 గంటలు డాక్టర్లు ఉండే విధంగా చేయాలని వారికి రక్త పరీక్షలు స్కానింగ్ లు రోగులకు కావలసినటువంటి మందులను 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా చేయాలని రోగులకు చేస్తున్నటువంటి రక్త పరీక్షలను 12 గంటలలో రోగులకు అందించాలని ఆయన కోరారు అదేవిధంగా ప్రవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ప్రైవేటు ఆసుపత్రులలో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని పేషెంట్లకు ఆంటీ బయోటిక్స్, స్టిరాయిడ్ మం దులను అధికంగా ఉపయోగించే విధంగా చేస్తున్నారని వాటిని అరికట్టాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అశోక్, మన్నెం బలరాం ,ఈశ్వర్ ,కురుమయ్య తదితరులున్నారు.

గ్రామంలో పరిశుద్యం లోపించకుండా జాగ్రత్త తీసుకోవాలి

నవతెలంగాణ - పానగల్



ఇంటి పక్కన ఖాళీ స్థలంలో పిచ్చి ముక్కలు పెరిగిన, మురికి నీరు ప్రవేశిస్తున్న వారికి నోటీసు ఇవ్వాలని గ్రామ కార్యదర్శులకు ఆదేశాలు జారీ జిల్లా అదునుపు లోకల్ బాడీ కలెక్టర్ సచిన్ గంగువర్ అమ్మ పాఠశాలలో పనులను పరిశీలన పనులు చేసిన బిల్లులు రాలేదని అమ్మ పాఠశాల చైర్మన్లు గ్రామ అధ్యక్షురాలు అదనపు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదులు గ్రామాల్లో పరిశుద్ధంగా ఉంచుకోవాలని వ్యాధులను రానీయకుండా ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని వనపర్తి జిల్లా అదనపు లోకల్ బాడీ జిల్లా కలెక్టర్ సచిత్ గంగువర్ అన్నారు పాన్గల్ మండలం పరిధిలోని తెల్ల రాళ్లపల్లి ,బండేపల్లి, గ్రామంలో శుక్రవారం రోజు డ్రై డే కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సందర్శిం చారు తెల్ల రాళ్లపల్లిలో రోడ్లమీద ఇంటి పక్కన మురికి నీరు వస్తున్న సందర్భంగా యజమానులకు నోటీసులు జారీ చేయాలని గ్రామ కార్యదర్శి ఆదేశించారు గ్రామపంచాయతీలో ఉన్న రికార్డులను పరిశీలించారు గ్రామాల్లో ఎక్కువగా పరిశుద్యం లోపించింది ఉందని పరిశుద్యం లోపించకుండా వ్యాధులు రాకుండా గ్రామ కార్యదర్శులు జాగ్రత్తలు తీసుకోవాలని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు అనంతరం బండేపల్లి గ్రామంలో అమ్మ పాఠశాల నిర్మించబడిన పనులను పరిశీలించారు ఆ పాఠశాల చైర్మన్ తో పాటు మండలంలో ఉన్న చైర్మన్లు మహిళా సంఘం నాయకురాలు అమ్మ పాఠశాలలో పనులు పూర్తి చేసి రెండు మాసాలు పూర్తి అయినప్పటికీ బిల్లులు రావడం లేదని పాఠశాల చైర్మన్లు వనపర్తి జిల్లా అదనపు లోకల్ బాడీ కలెక్టర్ సంచిత్ గంగవర్ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. బిల్లులు అడ్వాన్స్ గా ఉన్నాయని చెప్పి పనులు పూర్తి చేసిన తర్వాత బిల్లుల సంగతి ఇంజనీర్ అధికారులు విద్యాధికారులు ఇలాంటి రెస్పాన్స్ ఇవ్వడం లేదని చెర్మిలు తీసుకు వచ్చారన్నారు. పనులకు కోసం అప్పులు చేసి పనులు పూర్తి చేసాం బిల్లులు తొంద రగా చెల్లించాలని మహిళా సంఘం అధ్యక్షురాలు అమ్మ పాఠశాల చైర్మన్ సంబంధిత వినతి పత్రం ఇచ్చారు. జిల్లా అదనపు కలెక్టర్ వారం రోజుల్లో బిల్లు పూర్తి ఇచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు అనంతరం అన్ని గ్రామాల కార్యదర్శులకు పరిశుద్ధ విషయంలో నోటీసులు జారీ చేయాలని జిల్లా అదునుపు కలెక్టర్ సచిన్ గంగావర్ అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, గ్రామ కార్యదర్శులు పాఠశాల చైర్మన్లు ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి : డాక్టర్ సాయినాథ్ రెడ్డి

- ఆరోగ్యం పై జాగ్రత్తలు తీసుకోవాలి
- అడిషనల్ జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి

నవతెలంగాణ పెబ్బేరు



ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించి ఆరోగ్యం పై జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అడిషనల్ వైద్యశాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు ఫ్రైడే డ్రై డే సందర్భంగా జిల్లాలోనీ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ సందర్శనలో భాగంగా పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని మహాత్మ జ్యోతి రావు పూలే, కస్తూర్బా గాంధీ స్కూల్ కు అడిషనల్ జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాయినాథ్‌రెడ్డి సందర్శించారు.పాఠశాల గదులను,వంటశాలను పరిశీలించి, విద్యార్థినులకు ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం గురించి వివరించాలన్నారు. సిమెంట్ ట్యాంకుల్లో, పూల కుండీలలో, కూలర్లలో, చిన్న చిన్న పాత్రలో నీళ్లు నిలువ ఉంటే అందులో దోమలు గుడ్లు పెడతావి, ఆంటీ గుడ్లు లార్వాగా పెరిగి దోమలుగా తయారవుతాయన్నారు. అందుకోసం ప్రతి శుక్రవారం నీళ్లు నిలవకుండా పార బోయాలి అని సూచించారు.అలాగే విద్యార్థినుల వాష్ రూమ్ పోయిన తర్వాత, భోజనము ముందు తప్పనిసరిగా హ్యాండ్ వాష్ సూత్రాలు పాటించాలనీ వివరించారు.ప్రతి గురువారం రక్తహీనతకు సంబంధించిన ఐరన్ ఫోలిక్ టాబ్లెట్లు వేసుకోవాలనీ జిల్లా వ్యాధి నిరోధకశాధికారి డాక్టర్ పరిమళ చెప్పారు.ఇ కార్యక్రమంలో మున్సిపల్ చైర్-పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్,మున్సిపల్ కమిషనర్ అది శేషు, వైద్యాధికారులు శ్రీహరినత్ రెడ్డి, చంద్ర శేఖర్, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.ఫోటో రైట్ అప్ గురుకుల, కేజీబీవీ పాఠశాలల సందర్శనలో డాక్టర్ సాయినాథ్ రెడ్డి

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం : ఎమ్మెల్యే

నవతెలంగాణ - పెబ్బేరు

శ్రీరంగాపూర్ మండల పరిధిలోని తాటిపాముల గ్రామానికి చెందిన వడ్డె చంద్రయ్య గత నెల 30న తన సొంత మట్టి ఇంటిలో నిద్రిస్తుండగా అకాల వర్షం కురవడంతో ఇంటి పైకప్పు కూలి మీద పడడంతో అక్కడికక్కడే మృతి చెందారు.ఇ విషయాన్ని మండల కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకొని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మృతదేహానికి నివాళులర్పించి వడ్డె చంద్రయ్య కుమారుడు రాముడుకి తనవంతు ఆర్థిక సహాయం కూడా చేశారని మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్లడ్ జీవో నుండి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఎంతో చొరవ తీసుకొని ప్రత్యేకంగా కలెక్టర్ తో మాట్లాడి చంద్రయ్య కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపున అందవలసినటువంటి ఐదు లక్షల రూపాయలను శుక్రవారం వడ్డె చంద్రయ్య కుమారుడు రాముడు అకౌంట్లో వెయ్యడం జరిగింది అన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదేశాల మేరకు కుటుంబ సభ్యులను కలిసి వారికి మనోధైర్యం ఇవ్వడం జరిగిందని రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మృతుడి కుమారుడు రాముడు మాట్లాడుతూ తన తండ్రి ప్రమాదంపై ఎమ్మెల్యే మెగా రెడ్డి స్పందించిన తీరు ప్రభుత్వం నుండి వారం రోజుల్లోనే అందిన ఆర్థిక సహాయానికి ఎమ్మెల్యే తో పాటు జిల్లా కలెక్టర్, తహసీల్దార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులను కలిసిన వారిలో గ్రామ కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య నాయుడు, వెంకన్న, రామచంద్రయ్య, రాముడు, మహేష్, చిన్న వెంకటయ్య తదితరులు ఉన్నారు.

వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు : ఏఎస్పీ



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం ఉయ్యాలవాడ సమీపంలో ఉన్న మహాత్మ జ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాలలో జిల్లా అడిషనల్ ఏఎస్పీ సీహెచ్.రామేశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరై, షీ టీం సిబ్బందితో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా, పనిచేసే ప్రదేశంలో మహిళలు, విద్యార్థినిలు కొందరి ప్రవర్తనల చేత వేధింపులకు గురి అయితే షీ టీంకు ఫిర్యాదు చేయాలని లేదా డయల్ 100కు ఫోన్ కాల్ చేయాలని సూచించారు. అసభ్యంగా ప్రవర్తించిన, వేధింపులకు పాల్పడిన వారిపై చట్టం కఠిన చర్యలు తీసుకుంటుందని, నిర్భయంగా షీ టీమ్ వారికి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ఇతరుల చెప్పే మాయ మాటలు నమ్మి మోసపోవద్దని నిర్దేశం చేశారు. కార్యక్రమంలో షీ టీం ఇన్చార్జి విజయలక్ష్మి, షీ టీం సభ్యులు వెంకటయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు పండిట్‌కు ఉత్తమ అవార్డు



నవతెలంగాణ-ఊరుకొండ

మండల కేంద్రంలోని ప్రభుత్వ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో మాతృభాష తెలుగు బోధిస్తున్న వి.రాములు ఉపాధ్యాయునికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పురస్కారం లభించడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. విద్య బోధనలో మరింత ఉన్నతంగా ఉంటూ మరిన్ని ఉత్తమ అవార్డు తీసుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, ఊరుకొండ గ్రామస్తుల తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ల్యాబ్ టెక్నీషియన్‌గా సత్యం

నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న సత్యం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతులమీదుగా శుక్రవారం నియామక పత్రాన్ని అందుకున్నారు. గత 20ఏళ్లుగా ప్రభుత్వ ఆస్పత్రిలో కాంట్రాక్టు ఉద్యోగిగా పని చేస్తూ 2017లో పోటీ పరీక్షలు రాశారు. ఈ ఫలితాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెల్లడించింది. ఆయనకు ల్యాబ్ టెక్నీషియన్ ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక కావడంతో హైదరాబాదులోని మంత్రి చాంబర్లో ఉద్యోగ నియామక పత్రాన్ని అందుకున్నారు. జిల్లా వ్యాప్తంగా పలువురికి వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగం వచ్చింది. ఉమ్మడి జిల్లా యూనిట్‌గా తీసుకొని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ వారికి నియామక పత్రాలు అందించి వారిని అభినందించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

ఘనంగా ఈదమ్మ మహోత్సవం



నవతెలంగాణ-బల్మూరు

మండల పరిధిలోని తుమ్మెన పేట గ్రామ సమీపాన ఉన్న ఈదమ్మ దేవతకు వడి బియ్యం మహోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలతో పాటు మండల కేంద్రం నుండి అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు ఈదమ్మకు వడి బియ్యం సమర్పించారు. శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా ప్రతి ఏడు మండలం నుండి ఈదమ్మ గుడి వద్దకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకుంటారు. ఆనవాయితీ ప్రకారం మండల కేంద్రం నుండి విధిగా ఈదమ్మ దేవతకు వడిబియ్యం మొక్కులు ప్రధానంగా జరుపుతారు. ఎందుకు మండలాల్లోని గ్రామాల ప్రజలతో పాటు ఇతర గ్రామాల నుండి కూడా ప్రజలు వడి బియ్యం మహోత్సవం పాల్గొంటారు. ఈ ఉత్సవాలు ప్రతి ఏడాది ఎంతో వైభవంగా ఆనందోత్సాహాల మధ్య ప్రజలు జరుపుకుంటారు.

ముస్తాబావుతున్న మండపాలు..

- బిజీ బిజీగా యువత



నవతెలంగాణ-ఊరుకొండ

ఊరుకొండ మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఊరుకొండ పేట, జకినాల పల్లి, ఇప్పపహాడ్, నర్సంపల్లి, గుండ్ల గుంటపల్లి, ముచ్చర్లపల్లి, రామ్ రెడ్డి పల్లి, జగబోయినపల్లి, బొమ్మరాజు పల్లి, రాచాలపల్లి, మాదారం, రేవల్లి, గుడిగానిపల్లి తదితర గ్రామాల్లో శనివారం గణేష్ ఉత్సవాల సందర్భంగా ముందస్తుగానే ఆయా గ్రామాల యువత మండపాలను శోభాయమానంగా అలంకరించేదుకు అష్ట కష్టాలు పడుతున్నారు. ఉత్సవాలకు మండపాలను ముస్తాబు చేయడంలో చిన్నారులు, యువకులు బిజీబిజీగా కనిపిస్తున్నారు. వినాయక చవితికి మండపాల ఏర్పాటుతో ఆయా గ్రామాల్లో ముందుగానే పండగ వాతావరణం నెలకొంది.

ఘనంగా జూపల్లి అరుణ్ జన్మదినం



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

మండల కేంద్రంలో గల రత్న గిరి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ జూపల్లి అరుణ్ జన్మదిన వేడుకలు రత్నగిరి ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యాలయం ముందు ఏర్పా టు చేసిన కార్యక్రమంలో కేకును జూపల్లి కుటుంబ సభ్యురాలు జూపల్లి పుష్ప మ్మ కౌన్సిలర్లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జన్మదినం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజ కవర్గంలో వారసత్వ రాజకీయాలకు భిన్నంగా తనకంటూ పేరు ప్రఖ్యాతలు పొందుతూ రత్నగిరి ఫౌండేషన్ ద్వారా నిరుపేద నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వారికి అండగా వుంటూ యువత చేడు వ్యాసనాల బారిన పడకుండా చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియా డారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పసుపుల నర్సింహ, పిన్నంశెట్టి శేఖర్, నయీమ్, మేకల రాముడు, కమలాకర్ రావు, అన్వర్, ఖాదర్ పాషా, వంగ రాజశేఖర్ గౌడ్, బోరేల్లి మహేష్, శివ, ఎల్లగౌడ్, సీఆర్పీఎఫ్ రమేష్, కబీర్, జగతి, చంద్రశేఖర్ శెట్టి, కిరణ్, అఖిల్, వెంకట్, రాజు, కాంగ్రెస్ నాయకులు, రత్నగిరి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అచ్చంపేట అభివృద్ధికి..
కౌన్సిల్స్ అందరూ సహకరించాలి : ఎమ్మెల్యే

- మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక



నవతెలంగాణ-అచ్చంపేట

పట్టణం అభివృద్ధికి కౌన్సిల్ సభ్యులందరూ పూర్తిగా సహకరించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సూచించారు. శుక్రవారం కార్యాలయంలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులుగా షమీమ్, రాములు, ఖాదర్, జీవనజ్యోతిలను ఎన్నుకున్నారు. అనంతరం వారిని శాలువాలతో సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పట్టణాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ శైలజ రెడ్డి, కౌన్సిలర్లు ఉన్నారు.

కాంట్రాక్టర్ల కక్కుర్తి కారణమా..
ప్రజా ప్రతినిధుల చేతివాటమా..?

- నాసికా రకంగా చెక్‌డ్యామ్
- రైతులకు శాపంగా మారిన వైనం



నవతెలంగాణ-వంగూరు

కాంట్రాక్టర్ల కక్కుర్తి లేక ప్రజాప్రతినిధుల చేతివాటంతో గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో నాసికా రకంతో నిర్మించిన చెక్ డ్యామ్ పరిస్థితి రైతులకు శాపంగా మారిందని పలువురు చర్చించుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే ఈ ఉదాంతం వంగూరు మండలంలోని మిట్ట సదగోడు శివారులో ఉన్న దుందుభి వాగులో గత మూడు సంవత్సరాల క్రిందట కేసీఆర్ ప్రభుత్వంలో నిర్మాణం చేపట్టారు. ఈ దుందుభి వాగులో రెండు చెక్ డ్యాములను నిర్మిస్తే నీరు నిల్వ ఉండడంతో రైతులకు ఉపయోగం జరుగుతుందని గత ఎమ్మెల్యే గువ్వల బాలరాజు హయాంలో నిర్మాణం చేపట్టారు. నీరు నిల్వ ఉండి రైతులకు ఎంతో లాభం చేకూరుతుంది. అనుకున్న తరుణంలోనే చెక్ డ్యామ్ నేర్రలు పట్టి గత సంవత్సరం కిందటనే కూలిపోవడం జరిగింది. అదే సమయంలో ప్రతిపక్షంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఉద్యమించడంతో మళ్లీ నిర్మాణం చేపట్టారు. అయినప్పటికీ సంవత్సరం తిరగకముందే గత మూడు, నాలుగు రోజులకు కురుస్తున్న వర్షాలకు గాను 8 కోట్ల వ్యయంతో నిర్మించిన చెక్ డ్యామ్ ముందు భాగంలో ఉన్న బెడ్డు పెక్కులుగా లేవడంతో చెక్ డ్యామ్ మొత్తం ప్రమాదానికి గురవుతుందని ఆ చుట్టుపక్కల ఉన్న రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఉదాంతం అంతా కాంట్రాక్టర్ల కమీషన్ల కక్కుతికి ప్రజా ప్రతినిధులు కూడా లొంగడంతో నాసికా రకంగా ఈ చెక్ డ్యామ్ నిర్మించడం జరిగిందని తెలుస్తోంది. చెక్ డ్యామ్ కూలిపోతే రైతులకు వందల ఎకరాలకు నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకొని మళ్లీ పునర్నిర్మాణం చేపట్టాలని రైతులు కోరారు.

రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్
- సీజన్ వ్యాధుల నిర్మూలనకు కృషి చేయాలి



నవతెలంగాణ-తెలకపల్లి

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పత్తి, వరి, మిర్చి తదితర పంటలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని వెంటనే ప్రభుత్వం వీరిని ఆదుకోవాలని కోరుతూ శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వివిధ రకాల పంటలు నీట మునగడంతో పంటలను పరిశీలించామన్నారు. ఇదే గాక పొలాల్లో ఉన్న వరి కట్టలు తెగి పొలాల్లోకి ఇసుక మట్టలు రావడం వరి పంట ఇసుక మట్టలో కూరుకుపోయిందన్నారు.చాలా గ్రామాల్లో లింకు రోడ్లు తెగిపోయి పరిస్థితులు దుర్భరంగా మారాయని వెంటనే ప్రభుత్వం స్పందించి పంటలు నష్టపోయిన రైతులకు పత్తికి ఎకరాకు రూ.20వేలు, వరికి రూ.30వేల చొప్పున నష్టపరిహారాన్ని చెల్లించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే వ్యవసాయ అధికారులు నిర్దిష్టంగా పంట నష్టపరిహారాన్ని



అంచనా వేసి ఉన్నతాధికారులకు రిపోర్ట్ చేయాలని కోరారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులతో ప్రజలు అనేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని వైద్య ఆరోగ్య సిబ్బందిని గ్రామాలకు పంపించి అంటురోగాల బారిన పడకుండా ప్రజల్ని కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నందిపేట భాస్కర్, సీనియర్ నాయకులు విజయ్ గౌడు, గోపాసు లక్ష్మణ్, జగదీష్, చిట్టయ్య, నాగయ్య పాల్గొన్నారు.

తాడూర్ : కూలిపోయిన ఇళ్లకు, నష్టపోయిన పంటకు వెంటనే నష్టపరిహారం రూ.30వేలు ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అంతటి కాశన్న డిమాండ్ చేశారు. శుక్రవారం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు నివసిస్తున్న ఇల్లు వర్షానికి కూలాయన్నారు. కూలిపోయిన ఇళ్లకు తక్షణ పరిహారం అందించి వారిని ఆదుకోవాని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎన్ని పోతుల కాశన్న బహుజన నాయకులు బాలు రాములు కృష్ణయ్య చంద్రయ్య పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- సీహెచ్ ఓ సుధాకర్



నవతెలంగాణ-వంగూరు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీహెచ్‌ఓ సుధాకర్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కోనేటిపూర్ గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో క్యాంపు నిర్వహించి, డెంగ్యూ పాజిటివ్ ఉన్న వారి ఇంటి దగ్గరికి వెళ్లి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పెట్టుకొని బాధ్యతయుతంగా నిల్వ ఉన్న నీటిని పారదోలాలని సూచించారు. ఇంటి పరిసర ప్రాంతంలో పాత టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, తాగి పడవేసిన కొబ్బరి బొండాలలో నిల్వ ఉన్న నీటిలో దోమ పెరిగి అవకాశాలున్నాయి. కావున వాటిని ఇంటి ఆవరణంలో లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకట్ రాములు, పద్మ, శ్యామల, తదితరులు ఉన్నారు.

తక్షణమే బస్సు సౌకర్యం కల్పించాలి

- బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు డి.శేఖర్



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

మండల పరిధిలోని కుడికిళ్ల గ్రామానికి తక్షణమే బస్సు సౌకర్యం కల్పించాలని బీఆర్ఎస్వీఈ జిల్లా నాయకుడు డి.శేఖర్ కోరారు. శుక్రవారం కొల్లాపూర్ డీఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ మండలం, కుడికిళ్ల గ్రామానికి గతవారం రోజుల నుండి బస్సు సౌకర్యం లేక 30మంది పైగా విద్యార్థులు కొల్లాపూర్ ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలకు వెళ్లి చదువుకోవాలి. కాబట్టి విద్యార్థులకు బస్సు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కాబట్టి కుడికిళ్ల గ్రామానికి తక్షణమే బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఉదయం 9గంటలకు సాయంత్రం 5గంటలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థులు శివమణి, నందిని, లావణ్య, పవిత్ర, మనిషా, తులసి, నందిని, జ్యోతి, శైలజ, మీనాక్షి, అనిత పాల్గొన్నారు.

ప్రతి వైద్యుడు మానవతా దృష్టితో వైద్య సేవలందించాలి

- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్. కె.వి.స్వరాజ్యలక్ష్మి



నవతెలంగాణ-కందనూలు

ప్రతి వైద్యుడు మానవతా దృష్టితో వైద్య సేవలందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కె.వి.స్వరాజ్యలక్ష్మి అన్నారు.కలెక్టర్ ఆదేశానుసారం, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, చికెన్ గున్యా, టైఫాయిడ్, వైరల్ జ్వరాలు తదితర ప్రబలుతున్నాయని ప్రభుత్వ ప్రైవేటు ఆస్పత్రిల సమన్వయంతో ప్రజలకు సేవలు అందించాలనానరు. ప్రతి ఒక్క జ్వరం డెంగ్యూ కాదన్నారు. ప్రైవేటు ఆస్పత్రులలో అనుమానిత డెంగ్యూ వ్యాధిగ్రస్తులను దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపి రక్తనమునాలను టీ డయాగ్నస్టిక్‌కు పంపించి ఎలిసా టెస్టులో డెంగ్యూ జ్వరంగా నిర్ధారించిన తర్వాత మాత్రమే ప్రజలకు తెలపాలన్నారు. ప్రతి ప్రైవేటు క్లినిక్, ఆస్పత్రులలో, ల్యాబ్‌లలో ధరల పట్టికను తప్పనిసరిగా డిస్‌ప్లే చేయాలని, సేవలందిస్తున్న డాక్టర్ల పేర్లను, రిజిస్ట్రేషన్ నెంబర్‌తో సహా రిసెప్షన్ కౌంటర్ దగ్గర ప్రదర్శించాలన్నారు. గర్భస్రావ చట్టం, పీసీ, పీఎన్‌డీటీ చట్టం అమలు తీరును గురించి వివరంగా తెలిపారు. కార్యక్రమంలో ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ చెన్నయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవికుమార్, డాక్టర్ రాధిక, డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ రాజశేఖర్, డిప్యూటీ వైద్యాధికారులు డాక్టర్ వెంకటదాస్, డాక్టర్ తారా సింగ్, డాక్టర్ భీమా నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి శ్రీనివాసరావు, ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్స్ హాజరైనారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి
- భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత వాతావరణం కల్పిద్దాం



నవతెలంగాణ-కందనూలు

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దామని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత వాతావరణం కల్పించడం, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ కొత్త శ్రీనివాసులు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారులు, ఉద్యోగులు మట్టి వినాయక ప్రతిమలను స్వీకరించారు.

కొల్లాపూర్ : పర్యావరణం కోసం మట్టి వినాయకుడిని పూజించాలని వాటిని తయారు చేస్తూ విక్రయిస్తున్న వారిని కట్ట శ్రీనివాసులు ముదిరాజు ప్రశంసించారు. శుక్రవారం మట్టి వినాయకుని తయారుదారులకు ప్రకృతికి అనుకూలంగా పర్యావరణానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా మట్టి వినాయకులను ఎన్నో ఏళ్ల నుండి తయారు చేస్తూ భక్తులకు విక్రయిస్తున్న శాలువా వేసి సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ రోహిత్, హెల్త్ ఇన్స్‌పెక్టర్ రామ్మోహన్, కిషోర్ కుమార్, సబ్ ఆఫీసర్ రామ్మోహన్‌జీ, సాయిరెడ్డి, ప్రభాకర్, హెల్త్ అసిస్టెంట్ పాల్గొన్నారు.



కల్వకుర్తి టౌన్ : వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలను పూజించే విధంగా కృషి చేయాలని వాసవి సేవా ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు అన్నారు. పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆవరణలో శుక్రవారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, గౌరవ అధ్యక్షులు శివ, జగదీశ్వర్, గంధం ప్రసాద్, నీల లింగం, సతీష్ గుప్తా, చిదిరే శ్రీనివాస్ ఉన్నారు.

పద్మశాలి మహిళ సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-అచ్చంపేట

పట్టణంలోని భక్త మార్కండేయ దేవాలయం ఆవరణలో శుక్రవారం పద్మశాలి మహిళా సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా దాసుపత్రి శకుంతల, ప్రధాన కార్యదర్శిగా వనం గీత, కోశాధికారిగా గుర్రం హైమావతి, ఉపాధ్యక్షులుగా పులిజాల కల్యాణి, గంజి నిర్మల, కార్యదర్శులుగా నారాయణమ్మ, రాజేశ్వరి, కమిటీ సభ్యులను, సలహాదారులను ఎన్నుకున్నారు. పద్మశాలి మహిళ సంఘం నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన దాసుపత్రి శకుంతల మాట్లాడుతూ పద్మశాలి మహిళ సంఘం అభివృద్ధికి తోడ్పడుతానని, పద్మశాలి సంఘం, శివాలయ కమిటీ చేసే ఉత్సవాలు దిగ్విజయం కావడానికి తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. మహిళ సంఘం అధ్యక్షురాలుగా తనకు అవకాశం ఇచ్చినందుకు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు పులిజాల శ్రీనివాసులు, కోట కిషోర్, ఆలయ కమిటి అధ్యక్షులు వనం పర్వతాలు, చిలువేరు ధనరాజ్, మహిళ సంఘం అధ్యక్షురాలు కర్నాటి నిర్మల, చిలువేరు శ్రావణి పాల్గొన్నారు.

ఉత్సవ కమిటీలు సహకరించాలి : పోలీస్ శాఖ

నవతెలంగాణ - తిమ్మాజిపేట

గణేష్ ఉత్సవాలకు ఏర్పాట్లు మొదలయ్యాయి.. కొన్ని చోట్ల పూర్తయ్యాయి వాడవాడలా మండపాల ఏర్పాట్లు చేస్తున్నారు. వివిధ ఆకారాలతో మండపాలను సిద్ధం చేస్తున్నట్లు నిర్వాహకుల సందడి మరోవైపు పండగ ఉత్సాహాన్ని భక్తి భావం.. సామాజిక బాధ్యతతో వినాయక మండపాల నిర్వాహకులు చొరవ చూపాలని పోలీసు యంత్రాంగం కోరుతుంది. చవితి వేడుకలకు పోలీస్ శాఖ విధించిన నిబంధనలు తప్పకుండా పాటించాలని తిమ్మాజిపేట మండల ఎస్సై నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. గణేష్ ఉత్సవ కమిటీలు నిర్వాహకులు సహకరించాలని కోరారు.

- **నిర్వాహకులు పాటించాల్సిన నియమాలు..**

గణేష్ ప్రతిమలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు చేయాలి. ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.విగ్రహాల ఏర్పాటు సంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ మైకు వినియోగంపై డీఎస్పీ అనుమతి తప్పనిసరి. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేసుకోవాలి. గాలి వర్షాలకు మండపాలు కూలి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యుత్ షార్ట్ సర్క్యూటివ్ ప్రమాదాలు జరగకుండా నాణ్యమైన వైరును వినియోగించాలి. భక్తి భావనకు విరుద్ధమైన మద్యం, జూదం, రికార్డింగ్, డాన్స్ తదితర కార్యకలాపాలు చేపట్టవద్దు. రాజకీయ ప్రసంగాలు నినాదాలకు తావివ్వరాదు. వ్యక్తులు సమూహాలను రెచ్చగొట్టేలా వ్యవహరించొద్దు. రాజకీయపరమైన ఫ్లెక్సీలు మండపాల పరిసరాలలో స్వాగత తోరణాలు ఏర్పాటు చేయొద్దు. భారీ మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా రికార్డింగ్ సదుపాయం ఉన్న సీసీ కెమెరాలు ఎంట్రీ పార్కింగ్ స్థలాల్లో అమర్చుకోవాలి. బలవంతంగా నిధులు చందాలు సేకరించరాదు. టపాసులు తదితర పేలుడు వస్తువులు వినియోగించొద్దు. విద్యుత్ సరఫరా విషయంలో అధికారుల అనుమతి తప్పనిసరి. మండపాల వద్ద నిమజ్జనం వరకు ముగ్గురు వాలంటీర్లను నియమించుకోవాలి. మండపాల పరిసరాల్లో ఏదైనా అవాంఛనీయ ఘటన తలెత్తే అవకాశం ఉందని భావిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. అలాగే 100కు డయల్ చేయాలి. అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తుగా నీరు, ఇసుకతో నింపిన బకెట్లను అందుబాటులో ఉంచుకోవాలి. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బాక్స్ తదితర చిన్న సైజు స్పీకర్లనే మండపాలలో ఏర్పాటు చేసుకోవాలి. ఉదయం నుంచి రాత్రి 10గంటల వరకు మాత్రమే సౌండ్ సిస్టం వాడాలి. అర్ధరాత్రి వరకు సౌండ్స్ ఇతరత్రా పాటలు పెట్టొద్దు. కేవలం భక్తి పాటలు మాత్రమే వినిపించాలి. విద్యాసంస్థలు దవాఖానాలు న్యాయస్థానాలకు 100 మీటర్ల దూరం వరకు నిశ్శబ్దం జోనుగా ప్రకటించరాదన్న విషయాన్ని గుర్తించుకోవాలి.

- **పోలీసులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

వేడుకలు ప్రశాంతంగా ముగిసేలా అప్రమత్తంగా ఉండాలి. విగ్రహాల ఏర్పాటు ప్రదేశాన్ని సందర్శించి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలకుండా చూడాలి. పోలీసుల అనుమతి ఉంటేనే విగ్రహాలను ఏర్పాటు చేసుకునేందుకు సహకరించాలి. ప్రారంభం నుంచి నిమజ్జనం వరకు గస్తీ నీకు ఉంచాలి. మండపాల వద్ద ఇవు టీజింగ్ తదితర చట్ట వ్యతిరేక కార్యకలాభాలకు ఆస్కారం లేకుండా చర్యలు



తీసుకోవాలి. ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా విధి నిర్వహణ ఉండాలి. వేడుకలు మతసామరస్యానికి ప్రతీకగా నిలిచేలా అన్ని వర్గాల ప్రజలకు సూచనలివ్వాలి. డీజే సౌండ్స్‌పై అపోహలు వద్దు. డీజే సౌండ్‌కు హైకోర్టు నుంచి అనుమతి లేదు.ప్రశాంతతకి భంగం కలిగించే డీజే సాంగ్స్ ఉపయోగించిన ఎడల భారతీయ శిక్షణ స్మృతి సెక్షన్ 290, 183 శబ్ద కాలుష్య నియంత్రణ చట్టం మేరకు కేసులు నమోదు చేస్తాం. సౌండ్ సిస్టం నిర్వాహకులు వాడకందారులు ఆపరేటర్లపై కఠిన చర్యలు తీసుకోవడమే కాక డీజే సిస్టంను దాన్ని బిగించిన వాహనాన్ని జప్తు చేయబడును. ఊరేగింపు వేడుకల్లో ప్రజాశాంతికి భంగం కలిగించే డీజే సౌండ్స్‌లను వాడకం నిషేధించబడింది.

ఇళ్లలోకి వర్షపు నీరు

• రాత్రంతా జాగారం

నవ తెలంగాణ - ఊట్కూర్



గురువారం రాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజామున వరకు కురిసిన భారీ వర్షానికి మండలంలోని చిన్న పొర్ల గ్రామంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న మూడవ వార్డ్‌లోని పలు ఇండ్లలోకి వర్షపు నీరు చేరాయి. గ్రామంలోని బస్టాండ్ సమీపంలోని ఎర్రగుంట చెరువుకు వెళ్లే కాలువలో ఉన్న పెద్ద పైపులు చెత్తాచెదారం చేరి నిండిపోయి నీరు వెళ్లలేని పరిస్థితిలో మురికి పెద్ద కాలువ తెగిపోవడంతో ఆ నీరంతా ఇంట్లో ముందర పరిసరాల్లో ఇంట్లో చేరి సామగ్రి , దుస్తులు పాడైపోనట్లు బాధితలు ట్రాక్టర్ బాబు మియా , ఆటో రహీంలు పేర్కొన్నారు. ఇంట్లోకి చేరిన వర్షపు నీరు దాదాపు రెండు మూడు గంటల పాటు నీటిని ఎత్తిపోసే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు పచ్చిగా ఉండడంతో రాత్రంతా నిద్ర లేకుండా మహిళలు, పిల్లలు ,వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు వాపోయారు. లింగాధర్ చేనేత నేత కార్మికుడి ఇంట్లో వర్షపు నీరు చేరడంతో మగ్గల గుంతలు నీరు చేరి పనులకు అంతరాయం కల్గిందని పేర్కొన్నారు. పశువుల ఆస్పత్రి పక్కన ఉన్న వాటర్ ప్లాంట్‌లో వర్షపు నీరు చేరాయని వాటర్ ప్లాంట్ నిర్వాహకులు ఇర్షత్ పేర్కొన్నారు. గ్రామంలో మట్టి ఇండ్లు కురుస్తున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో సంబంధిత అధికారులకు తెలిపిన సమస్య పరిష్కారం కాలేదని సమస్య పరిష్కారం కాకపోవటంతో వర్షపు నీరు ఇంట్లో చేరాయని విధి ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

నవ తెలంగాణ - ఊట్కూర్



మండల కేంద్రంలోని బాలికల పాఠశాల (జీపీఎస్) పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న అనిత నారా యణపేట జిల్లా కేంద్రంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక కావడం పట్ల జిల్లా అసిస్టెంట్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి అధికారులు సమక్షంలో సన్మానించారు. రాష్ట్ర స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ జూన్ మాసంలో ప్రచురించిన పత్రికలో ప్రచురించిన ప్రత్యేక కథనానికి సేవలను గుర్తిస్తూ ఊట్కూర్ మండల ఆర్పీగా విధులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంగ్లం భాషను ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందించడం కోసం ఉపాధ్యాయులకు శిక్షణను విద్యార్థుల్లో ఇంగ్లీష్‌పైన సంపూర్ణ అవగాహన, ఆంగ్ల భాష నైపుణ్యాలను నేర్పిస్తూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అనిత ఎన్నికల కోవటం పట్ల గ్రామంలోని మాజీ ప్రజాప్రతి నిధులు పెద్దలు నాయకులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

మట్టి వినాయకులను పూజిద్దాం..
పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

• మాజీ కేంద్రప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్

నవ తెలంగాణ - నారాయణపేట



మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజించి పర్యావరణాన్ని పరిరక్షిద్దామని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పర్యావరణం దెబ్బ తినడంతో అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. పర్యావరణలోపంతో ప్రజలకు తీవ్రమైన వ్యాధులు ప్రభాలుతున్నాయని, ప్రకృతి దెబ్బతింటున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్, రసాయనాలతో ముప్పు ఉందని హెచ్చరించారు. హిందువులు భక్తి శ్రద్ధలతో జరుపుకునే గణేష్ ఉత్సవాల్లో రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను ప్రతిష్టించకుండా మట్టి వినాయకులను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడుకుందామని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మనమందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని ఆకాంక్షించారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం ..



పర్యావరణ పరిరక్షణకు కలిసికట్టుగా కృషి చేద్దామని ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ హంస వాహిని ఉన్నత పాఠశాలలో వినాయక చవితిని పురస్కరించుకొని విద్యార్థులు శుక్రవారం ఏకో ఫ్రెండ్లీ గణనాథులను తయారు చేశారు. సొంతంగా సేకరించిన వివిధ రకాలైన వస్తువులతో పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా లంబోదరుడి ప్రతిమలకు చక్కటి రూపం పోశారు. మట్టి, పసుపు, కూరగాయలు, పండ్లు, ఆకులు, డ్రై ఫ్రూట్స్ వంటి వాటిని ఉపయోగించి ఏకదంతుడి రూపాన్ని సిద్ధం చేశారు. చక్కటి ప్రతిమలను ఎంపిక చేసి విద్యార్థులకు బహుమతులను అందించారు. అంతకుముందు బాలగంగాధర్ తిలక్ గణేష్ ఉత్సవాల ప్రారంభ అవశ్యకతను తెలియజేస్తూ వ్యాసరచన పోటీలు, గణనాథుని చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. విజేతలను అభినందించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, తిరుపతి, శ్రీనివాస్, సౌజన్య, నమ్రత, అఖిల, అనిత, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

మట్టివినాయకులను ప్రతిష్టిద్దాం

• ప్రతిభ హైస్కూల్ కరస్పాండెంట్ హనుమంత్‌రెడ్డి

నవ తెలంగాణ - మరికల్

ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులని ప్రతిష్టించి పూజలు నిర్వహిం చాలని ప్రతిభ హైస్కూల్ కరస్పాండెంట్ హనుమంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మరికల్ మండల కేంద్రంలోని ప్రతిభ హైస్కూల్‌లో మట్టి వినాయకులను విద్యార్థులు పాఠశాలలో ప్రతిష్టించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాం డెంట్ మాట్లాడుతూ మట్టి వినాయకులతో చేసిన వినాయకులను ప్రతిష్టించడం నీటి కాలుష్యం వాతావరణ కాలుష్యం నుంచి మనకు మనం కాపాడుకునే వారమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

నవతెలంగాణ - నారాయణపేట



సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా జిల్లాస్థాయిలో తేదీ 5-9-2024 రోజు ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఉత్తమ ఉపాధ్యా అవార్డులు ఇచ్చారు. నారాయణపేట మండలంలోని జాజపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి మంగళ ఎస్సే హిందీకి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల ఆవరణలో మంగళ కు ప్రధానోపా ధ్యా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయురాలకు అవార్డు రావడం వల్ల విద్యార్థులకు ఇంకా రెట్టిం పు ఉత్సవంతో విద్యను బోధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందము హెచ్.భాను ప్రకాష్, లక్ష్మణ్, నరసింహ, ప్రతాప్, శశిరేఖ, నిర్మల, శిరీష మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

శాంతియుతంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలి

• ఎస్పీ యోగేష్ గౌతమ్

నవ తెలంగాణ - ఊట్కూర్

గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ పేర్కొన్నారు. ఊట్కూర్ మండల కేంద్రంలో శుక్రవారం ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ పర్యటించి గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉట్కూర్ పోలీస్ స్టేషన్ లో గణేష్ మండపాల ఆర్గనైజర్స్‌తో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు . గణేష్ మండపాల వద్ద పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, ఫైర్ సేఫ్టీ తీసుకోవాలని అన్నారు. గణేష్ మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, రాత్రి సమయంలో మండపం దగ్గర వాలంటీర్స్ తప్పకుండా ఉండాలని సూచించారు. అనంతరం నిమజ్జన సమయంలో గణేష్ విగ్రహాలు వెళ్లే గణేష్ మార్గ్‌ను ఆయన పరిశీలించారు. వినాయక విగ్రహల నిమజ్జన సమయంలో ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు . పోలీసు, రెవెన్యూ అధికారులు నిమజ్జనం సమయంలో రూట్ మార్గంలో ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని ముందస్తు తెలుసుకొని పరిష్కరించాలని సూచించారు. గణేష్ మార్గ్ గ్రూప్ లో కరెంటు వైర్లు ఇబ్బంది లేకుండా, రోడ్డు వర్క్స్, రోడ్డుకి ఇరువైపుల చెట్ల కొమ్మలను తీసేయాలని, నిమజ్జనం సమయంలో పెద్ద చెరువు దగ్గర బ్యారికెట్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. చెరువు దగ్గరకు చిన్న పిల్లలు, వృద్ధులు రాకుండా చూడాలని సూచించారు. గణేష్ విగ్రహాలు, పెద్దగా ఉంటే క్రేన్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పోలీస్ శాఖ నుంచి పూర్తిస్థాయిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఉట్కూరులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. నిమజ్జన సమయంలో యువకులు సమయమానం పాటించాలని ఉత్సాహ కమిటీ పెద్దలు ముందుండి చూసుకోవాలన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ పండుగల సందర్భంగా ప్రజలంతా సహకరించాలని, ఎవరైనా అలజడులు సృష్టించాలని చూస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐలు చంద్రశేఖర్ , రామ్ లాల్ , ఎంపీడీవో ధనంజయ గౌడ్, తహసీల్దార్ రవి , ఎస్సై కృష్ణంరాజు, ఉట్కూరు మండల ఉత్సవ కమిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ - మాగనూర్



రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా సైక్లింగ్ పోటీలకు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ మధుసూదన్ తెలిపారు. మాగనూరు మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పీ .మల్లారెడ్డి, బీ. విజయ కాంతారావు ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటీ బీ.గోపాలం ఆధ్వర్యంలో మాగనూర్ మండల కేంద్రంలోని ప్రతిభ విద్యా నికేతన్ పాఠశాల సబ్ జూనియర్స్ బాలికలకు రోడ్డు స్పీడ్ రెండు కిలో మీటర్ల సైక్లింగ్ పోటీలు నిర్వహించారు. కె. శృతి, ఎం. లావణ్య ప్రథమ ,ద్వితీయ స్థానం పొంది రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా సైక్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు .రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన బాలికలు ఈనెల 14 నుంచి 15 వరకు నిజామాబాద్ లో జరుగు రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బాలికలను జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.గోపాలం శాలువా, మెడల్స్ అందజేసి సన్మానించారు. సైక్లింగ్ పోటీల నిర్వహించిన జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.గోపాలంను పాఠ శాల వారు అభినందించి కృత జ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మహేశ్వరి, ఉపాధ్యాయబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

గుంతలమయంగా బీటీ రోడ్డు

నవ తెలంగాణ - మాగనూర్

మాగనూరు మండలంలోని నేరడగం నుంచి ఉజ్జెల్లీకి వెళ్లే బీటీ రోడ్డు గుంతల మాయంగా మారింది. తెలంగాణ రాష్ట్రం కర్ణాటక బార్డర్ అయిన ఉజ్జల్లి, బైరంపల్లి గ్రామాలు ఆ గ్రామాల నుంచి రాత్రి సమయంలో బైక్ లపై వెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ గ్రామాలకు సంబంధించి నిండు గర్భిణులు ఉజ్జెలీ, బైరంపల్లి నుంచి మక్తల్ కు వెళ్లాలంటే వారి భాద చెప్పుకోలేని పరిస్థితి. తెలంగాణ ప్రభుత్వం మక్తల్ ఎంఎల్ఏ వాకిటి శ్రీహరి , అధికారులు చొరవ తీసుకొని ప్రస్తుతానికి మొరంవేయించి ప్రయాణికులను అదుకోవాలని టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొప్పలి వెంకటేష్ మాదిగ కోరారు.

పోస్టర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని డీడబ్ల్యూఓ కార్యాలయంలో శుక్రవారం పోషణ్ మా 2024 పోస్టర్లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె. సౌభాగ్య లక్ష్మి తో కలిసి ఇన్‌చార్జ్ డీడబ్ల్యూఓ జయ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు పోషణ్ మాసంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నేటి సుపోషిత కిషోర బాలికలే రేపటి శక్తి వంతమైన మహిళలు అని అన్నారు. ఈ కార్యక్రమంల ఏసీడీపీఓ వెంకటమ్మ, సూపర్‌వైజర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది, ఉమెన్ హబ్ బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దాడీ కేసులో.. ముగ్గురికి జైలు శిక్ష

నవతెలంగాణ - ఆత్మకూర్

దాడీ ఘటనలో ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గ్రామానికి చెందిన ముగ్గురికి జైలు శిక్ష , అపరాధ రుసుం విధించినట్లు ఆత్మకూరు పోలీస్ విచారణ అధికారి బీచుపల్లి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేసుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. సెప్టెంబర్ 11, 2018 న ములమల్ల గ్రామంలో గుడిసె కృష్ణయ్య(60) ఇంటిదగ్గర మరుగుదొడ్డి గోతి తవ్వే విషయంలో ప్రక్క ఇంటివారు నీవు ఎవరిని అడిగి గోతి తవ్వ తున్నావని అడిగే సందర్భంగా గొడవపడటం జరిగిందని, ఇట్టి విషయంపై ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇట్టి ఫిర్యాదు పై విచారణ అధికారిగా బీచుపల్లి సంఘటనను విచారించి కేసు నమోదు చేశారు. అనంతరం ఆత్మకూరు న్యాయస్థానానికి పంపారు. విచారణలో వాదనలు విన్న న్యాయస్థానం గుడిసే కృష్ణయ్యపై, సంబంధించిన వారిపై దాడికి పాల్పడిన వారిని, సాక్షులను విచారించి శుక్రవారం దాడికి పాల్పడిన వల్లూరి ఆశన్న, వల్లూరి శ్రీను, వల్లూరి మహేందర్ ,ముగ్గురికి నాలుగు నెలల జైలు శిక్ష, ఒక్కొక్కరికీ రూ. 500 అపరాధ రుసుం చెల్లించాలని ఆత్మకూరు న్యాయస్థానం జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఎస్ శిరీష తీర్పు ఇచ్చినట్లు పోలీస్ విచారణ అధికారి బీచుపల్లి తెలిపారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

• మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్

నవతెలంగాణ - ఆత్మకూరు



కలెక్టర్ ఆదేశాల మేరకు .. ఆత్మకూరు పట్టణంలోని పదో వార్డు , ఏడో వార్డులో శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలనీవాసులకు సూచించారు. ప్రస్తుత వర్షాల దృశ్య విష జ్వరాలు అవకాశముందని తెలిపారు. ఈ సందర్భంగా వార్డులోని కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ నాగరాజు, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి ,మున్సిపల్ ప్రత్యేక అధికారి డాక్టర్ శ్రీనివాస్ ,వార్డ్ కౌన్సిలర్లు తబ్బుమ్ మోసీన్, ఆర్ పీ లు, వైద్య సిబ్బంది, మున్సిపల్ కార్మికులు , వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - వీపనగండ్ల

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసరావు, మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ అన్నారు. మండలంలోని కొర్ల కుంట, గోపాల్దిన్నె గ్రామాల్లో వర్షాకాలంలో వ్యాప్తి చెందే సీజనల్ వ్యాధులపై వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హిమవర్ధన్ , ఏఎన్ఎ మల్లేశ్వరి , గీత ఆశాకార్యకర్తలు,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

నవతెలంగాణ - అలంపూర్



అలంపూర్ పట్టణంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను శుక్రవారం పట్టణ ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. మొత్తం 3 వందల మట్టి విగ్రహాలను పంపిణీ చేసినట్లు వివకానంద యూత్ నాయకులు సంజీవ నాయుడు తెలిపారు. గత 12 సంవత్సరాలుగా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని, మట్టి వినాయక విగ్రహాలను వినియోగించడం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చునని ప్రజలకు తెలిపారు. మట్టి వినాయక విగ్రహాలతో పండగను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత జితేందర్ గౌడ్, వివేకానంద యూత్ అధ్యక్షులు రజిని బాబు, ఉపాధ్యక్షుడు ప్రశాంత్, సంజీవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులను ప్రతిష్టించాలి

• మట్టి వినాయక విగ్రహాల అందజేత • మున్సిపల్ చైర్ పర్సన్ నిధుల కరుణ శ్రీ సాయి



నవతెలంగాణ - పెబ్బేరు

పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. శుక్రవారం కలెక్టర్ ఆదేశాల మేరకు.. పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో మట్టి వినాయకుల విగ్రహాలను ఉచితంగా ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీసాయినాథ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా మట్టి వినాయకుడినే ప్రతిష్టించి పూజించాలన్నారు.దీంతో పర్యావరణాన్ని కూడా కాపాడినట్టు అవుతుందన్నారు.ఈ కార్యక్ర మంలో వైస్ చైర్మన్ కర్రెస్వామి, కమిషనర్ ఆదిశేషు, మేనేజర్ గణేష్ బాబు, జూనియర్ అసిస్టెంట్ భూరణ, బిల్ కలెక్టర్ కృష్ణయ్య వార్డు ఆఫీసర్స్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

• కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు ఎస్. భగవంతు

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండలంలోని ఖానాపురం గ్రామ శివారులో ఇటీవల కురుస్తున్న వర్షాలకు అమరచింత చెరువు అలుగు పారడంతో ఆత్మకూరు సమీపంలో గల కానాపురం గ్రామ శివారులోని రైతుల పంట పొలాలు దాదాపు 30 ఎకరాల లో వరి నీటిలో మునిగిపోయింది. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి నష్టపోతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి రైతులను ఆదుకోవాలని మండల కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు భగవంతు , రైతులు కోరుతున్నారు.

రోడ్డు ఇలా... పోయేదేలా...!

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణం నుంచి మదనాపురం, కొత్తకోట జిల్లా కేంద్ర వనపర్తికి వెళ్లడానికి ఇదివరకు మదనాపురం కొత్తకోట వనపర్తి వెళ్లే మార్గం ఉండేది. ప్రస్తుతం ఇటీవల వర్షాల కారణంగా మధునాపురం దగ్గర ఉన్న ఊక చెట్టువాగు వరద రావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. గురువారం సాయంత్రం పూక చెట్టు వాగు పై తాత్కాలిక మొరుసు వేసినప్పటికీ రాత్రి వర్షం రావడంతో ప్రస్తుతం ఉన్న బ్రిడ్జి పైన నీళ్లు పారుతున్నాయి. దీంతో ఆత్మకూరు పట్టణం నుంచి వనపర్తికి వెళ్లే దారిని ఆత్మకురులో రోడ్డును మళ్లించడం జరిగింది. ఆత్మకూరు నుంచి రామనుపాడు మీదుగా మదనాపురం కొత్తకోట వనపర్తి వెళ్లాల్సి వస్తుంది. అయితే ఇట్టి సక్రమంగా లేకపోవడం వల్ల బైకులు, వాహనాలు రోడ్డు బురదమయం కావడంతో బురదలోనే వాహనాలు, బైకులు ఇరుక్కుంటున్నాయని వాహనదారులు పేర్కొంటున్నారు. అధికారులు చొరవ తీసుకొని రోడ్డు బాగు చేయాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు గోపీ కోరారు.



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ - వనపర్తి రూరల్



వనపర్తి జిల్లా కేంద్రంలోని 19 వార్డులో ముష్టి బుచ్చమ్మ మృతి చెందింది. ఈ విషయాన్ని వార్డు కౌన్సిలర్ చంద్రకళ ఎల్ఐసీ కృష్ణలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డికి సమాచారం అందించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు.. పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ బాధిత కుటుంబానికి రూ. 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారికి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, గోపి, కృష్ణ సాగర్, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
శనివారం | సెప్టెంబర్ 07, 2024 | www.navatelangana.com

గుంతలమయంగా రోడ్లు

- ఇబ్బందుల్లో వాహనదారులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు





నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రధాన రోడ్లు ఎక్కడ చూసినా గుంతలే దర్శనమిస్తున్నాయి. దీంతో వాహనదారులు, పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తుండటం కొసమెరుపు. పట్టణ రోడ్లే కానీ మున్సిపాలిటీకి సంబంధం లేదు. ఆర్అండ్‌బీకి సంబంధించిన రోడ్లు ఒక్కో గుంత ఒక్కో ఫీట్ లోపలికి ఉండటంతో వర్షపు నీరు అందులో వచ్చి చేరుతోంది. దీంతో వర్షపు నీటితో నిండిపోయిన రోడ్లు ఎక్కడ చదునుగా ఉన్నాయో.. ఎక్కడెక్కడ గుంతలు ఉన్నా యో తెలియక రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న పరిస్థితి నెలకొందని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వాహనాలు, ప్రజలు తిరిగే సెకండ్ రైల్వే గేటు సమీపంలోని పంచాయతీ రాజ్ కార్యాలయం, అంబేద్కర్ చౌక్ ,కృష్ణవేణిచౌక్ ,శివాని సూపర్ మార్కెట్ ఎదురుగా... ఇలా ఎక్కడ చూసినా ప్రధాన రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయి. ప్యాచ్ పనులంటే ఎక్కడైనా డాంబర్ తెచ్చి రోడ్డుపై వేసి గుంతలు పూడ్చడం చూశాం కానీ గద్వాలలో వెరైటీగా పడిపోయిన పాత ఇంటి గోడ ఇటుకలు, మట్టి తెచ్చి చదును చేస్తుండడం గమ నార్హం. ఆ శాఖలో ప్యాచ్ పనులు చేయడానికి డబ్బులు(బడ్జెట్) లేవా? లేక పనులు చేసే వారు (కాంట్రాక్టర్లు) ముందుకు రాకనో? తెలియట్లేదు కానీ అధికారులు మాత్రం ఏదో ఒక మట్టో, ఇటుకనో తెచ్చి పూడ్చి చేతులు దులుపు కుంటున్నట్లు స్థానికులు, వాహనదారులు పేర్కొంటున్నారు. గుడ్డి కన్న- మెల్ల మేలు అన్నట్టుగా పట్టణ ప్రజలు ముక్కున వేలేసుకుని ఏమి చేయలేక, ఎవరినీ అడగలేక గతుకుల రోడ్లకు-అతుకుల బేరం అనుకుని చూసి చూడనట్టు వెళ్తున్న పరిస్థితి దాపురించింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేపట్టి వాహనదారులు, ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నవతెలంగాణ - గట్టు

గట్టు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలోని ప్రధాన రోడ్లు గుంతలమయంగా మారాయి. రహదారులు కానీ గ్రామాలలోని సీసీ రోడ్లు ,మట్టి రోడ్లు సంబంధం లేకుండా ఆర్ అండ్ బీ సంబంధించిన రోడ్లు ఒక్కో గుంత ఒక్కో ఫీట్ లోపలికి ఉండటంతో వర్షపు నీరు వచ్చి చేరుతోంది. వర్షపు నీటితో నిండిన రోడ్లు ఎక్కడ సాఫ్‌గా ఉన్నాయో, ఎక్కడెక్కడ గుంతలు ఉన్నాయో తెలియని పరిస్థితి నెలకొంది. బలిగార నుంచి మాచర్ల కు వెళ్లాలంటే నరకయాతన తప్పడంలేదని వాహనదారులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కనీసం గుంతలమయంగా మారిన రోడ్లపై మట్టి వేసి చదును చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

- ఎంపీడీవో చెన్నయ్య



నవతెలంగాణ - గట్టు

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని ఎంపీడీవో చెన్నయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను ఎంపీడీవో సందర్శించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని పలు విష యాలపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు రాని పిల్లలను వారి తల్లి దండ్రులతో మాట్లాడి పిల్లలను బడిలో చేర్పించారు . ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లా డుతూ బడిఈడు పిల్లలందరూ బడిలో ఉండాలని అన్నారు. పాఠశాల తర గతి గదులను పర్యవేక్షించి విద్యార్థులతో సంభాషించారు. విద్య అనేది పిల్లల ప్రాథమిక హక్కు అని అన్నారు. పిల్లవాడి చదువు ఆ కుటుం బానికి, తల్లిదం డ్రులు, గ్రామానికి మంచి పేరు తెస్తుందని అన్నారు. విద్యార్థులను బాల్యంలో చదువుకు పంపకుండా కూలీ పనులు చేయిస్తే వారు బాలకార్మి కులుగా తయారై భవిష్యత్తులో అనేక అడ్డంకులను ఎదుర్కొనే అవకాశాలు లేకపోలేదని అన్నారు. పిల్లలందరూ క్రమం తప్పకుండా ప్రతిరోజు పాఠశాలకు వచ్చి చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

- ఎస్ఐ కేటీ మల్లేష్

నవతెలంగాణ - గట్టు

వినాయక చవితి పండుగ సందర్భంగా గట్టు ఎస్సై కేటీ మల్లేష్ మండల ప్రజలకు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను ప్రతిష్ఠించుకొని భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకోవాలన్నారు. విగ్నేశ్వరుని కృపతో విఘ్నాలన్ని తొలగి, అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలు గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి వినాయక మండపాల సభ్యులు అనుమతి తీసుకోవాలని సూచించారు.

భారీ వర్షాలకు దెబ్బతిన్న ఇండ్ల పరిశీలన



నవతెలంగాణ - ఉండవల్లి

ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను స్పెషల్ అధికారి సక్రియనాయక్, అభివృద్ధి అధికారి భాస్కర్ స్థానిక అధికారులతో పరిశీ లించారు. శుక్రవారం మానవపాడు, అమరాయి గ్రామాలలో పర్యటించారు. అమరాయివాగు ప్రభావం వల్ల వరదతో రాకపోకలు నిలిచిపోవడం వలన అధికారులు పరిశీలించారు. ప్రాణహాని జరుగలేదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాలు కురుస్తుండడంతో మట్టి మిద్దెల్లో నివాసం ఉంటున్న కుటుంబాలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. పశు సంపద కాపాడు కోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి , అంగన్వాడీ ఆశా కార్యకర్తలు , స్థానికులు పాల్గొన్నారు.

మృతిదేహానికి నివాళి

నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని రేవులపల్లి గ్రామానికి చెందిన నాయకులు హరీష్ తల్లి మాణిక్యమ్మ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి ఆమె స్వగృహం చేరుకుని పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ శివారెడ్డి, నాయకులు కృష్ణయ్య చంద్రములు, భగీరథ వంశీ, కొత్త గణేష్,వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వినాయక చవితిని జరుపుకోవాలి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

భక్తిశ్రద్ధలతో వినాయక చవితిని జరుపుకోవాలని కలెక్టర్ బీ. ఎం సంతోష్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గణపతి ఆశీర్వాదాలతో జిల్లాలో ప్రతి ఒక్కరికీ సుఖ సంతోషాలు,శాంతి, ఆర్థిక స్థితి మెరుగుపడాలని ఆకా ంక్షిం చారు. పర్యావరణ రక్షణ కోసం మట్టి గణేష్ విగ్రహాలను వినుయో గించాలని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను నిషేధించి, నీటి కాలు ష్యం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.గణేష్ విగ్రహాల నిమ జ్జన సమయంలో స్వచ్ఛత, క్రమశిక్షణ పాటించాలని, ప్రభుత్వానికి సహకరి ంచా లని కోరారు. వినాయక నిమజ్జనానికి ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసిన నది అగ్ర హారం, జమ్మి చేడు, బీచ్‌పల్లి, జూరాల డ్యాం ప్రాంతాల్లోనే నిమజ్జనం చేయాలన్నారు.ప్రజలు ప్రశాంతవాతావరణంలో పండుగను జరుపుకోవాలని సూచించారు.

మట్టి వినాయకులను ప్రతిష్టించి..
పర్యావరణాన్ని పరిరక్షిద్దాం : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పర్యావ రణాన్ని పరిరక్షిద్దామని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. శుక్రవారం ఐ.డీ.ఓ.సీ ఆవరణలో జిల్లా వెనకబడిన తరగ తుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్ర మంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి తయారు చేసిన 2000 మట్టి వినాయక విగ్రహాలను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాల వినియోగం ఎంతో ముఖ్యమని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారైన విగ్రహాలు నీటి వనరులను కలుషితం చేయడమే కాకుండా, వాటిని నదుల్లో, సరస్సుల్లో , చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల, అక్కడి జీవ వైవిధ్యానికి కూడా నష్టం జరుగుతుందని అన్నారు. మట్టి వినాయక విగ్రహాలు సహజంగా కరిగి పోతూ పర్యావరణానికి ఎటువంటి

హానీ కలిగించవని పేర్కొన్నారు. పట్టణాలతో పాటు గ్రామాలలో కూడా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. మట్టి గణపతులు గద్వాల్‌కు 1000, అయిజకు 500 , అలంపూర్‌కు 250, వడ్డేపల్లి 250 విగ్రహాలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, గణేష్ చతుర్థి పర్యావరణ రహిత పండుగగా జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు నర్సింగా రావు, శ్రీనివాసులు, ఏఓ వీర భద్రప్ప, ఈడీ ఎస్సీ రమేష్ బాబు, డీఎం విమల, సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.



సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయండి : ఎస్పీ

నవ తెలంగాణ - జోగులంబ గద్వాల

మొబైల్ ఫోన్ పోగొట్టుకుంటే చింతించవద్దని.. తక్షణమే సీ.ఈ.ఐ.ఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ సిబ్బంది రికవరీ చేసి అప్పగించడం జరుగుతుందని ఎస్పీ టి.శ్రీనివాసరావు తెలిపారు.జిల్లా పరిధిలోని సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న సెల్ ఫోన్ల స్వాధీనంకు సంబందించి సీ.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా ఎక్కువ మొబైల్స్ రికవరీ చేసిన ఐజ, గద్వాల్ టౌన్, గద్వాల్ రూరల్, శాంతి నగర్, గట్టు, ఆలంపూర్ పోలీస్ స్టేషన్‌ల సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దొంగతనం కాని , పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ కోసం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా పరిధిలో ఇప్పటి వరకు 2332 సీ.ఈ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయగా ఇందులో 1330 సెల్ ఫోన్లను గుర్తించి అందులో ఇప్పటి వరకు 849 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని సెల్ ఫోన్ యజమానులకు అందజేసినట్లు తెలి



పారు. సెల్ ఫోన్ దొంగతనాల నుంచి విముక్తి కల్పిం చడానికి డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్ సీ.ఈ.ఐ.ఆర్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సీ.ఈ.ఐ.ఆర్ పోర్టల్ (https://www.ceir.gov.in) బ్లాక్ చేసి, సంబ ంధిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో డీసీ ఆర్బీ ఎస్సై రజిత, పోలీస్ సిబ్బంది ఆకాష్ , బిమేశ్, రఘునాథ రెడ్డి, వీరేష్, మస్తాన్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి..

- పోలీసులకు ఫిర్యాదు



నవతెలంగాణ - ధరూర్

భూతగాదాల విషయంలో ఓ వ్యక్తిపై ఏకంగా 9 మంది అకారణంగా దాడి చేసిన ఘటన ధరూర్ మండలంలోని మన్నాపురం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మన్నాపురం గ్రామానికి చెందిన కురువ ఊరబావి రాముడు తన వ్యవసాయ పొలంలోని ఇతరులు అకారణంగా ప్రవేశించి పొలం గెట్టును నరుకుతున్న సమయంలో తనపంట పొలంలోని గెట్టును ఎందుకు నరుకుతున్నావని ప్రశ్నించగా అదే గ్రామానికి చెందిన 9 మంది అకారణంగా పొలంలోకి ప్రవే శించి దాడి చేసి గాయపరిచారని తెలిపారు. తనపై దాడికి పాల్పడిన వ్యక్తు లపై కేసు నమోదు చేయాలని ధరూర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధి తుడు తెలిపారు. అకారణంగా దాడి చేసిన తిరుమలేష్, శ్రీను ,చంద్రన్న, తి మోస్, హనుమంతు, మల్లకంటి, పెద్ద గోవిందు, పద్మ మ్మ ,చిన్న గోవిందులపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

బాలికలు పౌష్టికాహారంను తీసుకోవాలి

- సూపర్‌వైజర్ వాసంతి



నవతెలంగాణ - గట్టు

బాలికలు పౌష్టికాహారంను తప్పక తీసుకోవాలని సూపర్‌వైజర్ వాసంతి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మిట్టదొడ్డి గ్రామంలో పోషణ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి కిషోర బాలికలే రేపటి శక్తివంతమైన మహిళలుగా తీర్చిదిద్దాలంటే తల్లలూ కిషోరబాలికలు రక్తహీనత లేకుండా పోషక విలువలున్న ఆహారం తీసుకో వాలన్నారు. ఎక్కువ పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని, బాలా మృతం ప్రాముఖ్యతను వివరించారు. అంతేకాకుండా ప్రీ స్కూల్ పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య నైపుణ్యాలు నేర్పించటం జరుగుతందని సూపర్‌వైజర్ వాసంతి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశా వర్కర్లు , అంగన్‌వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ జన్మదినం

నవతెలంగాణ - మల్దకల్

మాజీ జడ్పీ చైర్ పర్సన్ , గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ సరిత జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాలలో సద్దలోని పల్లి, కుర్తి రావులచెరువులో కే భగవంతు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘన ంగా నిర్వహించారు. గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఊరబ్బాయి రఘు సరిత జన్మదిన వేడుకల సందర్భంగా రక్తదానం చేశారు. సమాజంలో నిరంతరం జరిగే ఒకప్రత్యేకమైన సంద ర్భంలో వేడుకలు సంఘటనలు సందర్భాలు ఉన్న ప్పుడు రక్తదానం చేస్తే ఇతరుల ఆరోగ్యా పరిస్థి తులలో తోడుపాటు సహాయ సహకారాలు ఉంటా యని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దొడ్డి రామ కృష్ణ, సద్దాలోనిపల్లి మాజీ సర్పంచ్ యూ. గోపాల్, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - గట్టు

మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారంమాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇన్‌చార్జి సరిత తిరుపతయ్య జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





పౌష్టికాహారంతోనే తల్లి, బిడ్డ క్షేమం

- ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణ



నవతెలంగాణ - ధరూర్

పౌష్టికాహారం తీసుకుంటేనే తల్లీ, బిడ్డ క్షేమంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణ అన్నారు. శుక్రవారం మండలంలోని చింతరేవుల గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలలో పోషణ మాసం సందర్భంగా అంగన్వాడి 1వ సెక్టార్ సెంటర్ లో తల్లులకు సూపర్‌వైజర్ అరుణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ.. పౌష్టికాహారంతోనే తల్లి, బిడ్డ క్షేమంమని, గర్భిణులు పౌష్టికఆహారం, పండ్లు, ఆకుకూరలు , కూరగాయలు, పాలు, మాంసం ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. దీంతో రక్తహీనత లేకుండా సుఖప్రసవం జరుగుతుందని అన్నారు. బరువు తక్కువ పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతినెల పిల్లల బరువు చూయించుకొని వారి గ్రోత్ ను తెలుసు కోవాలని తల్లులకు అవగహన కల్పించారు. అంగన్వాడీ టీచర్లు అంగన్వాడీ సెంటర్ లోనే 15రోజులకోసారి బరువును లెక్కిస్తారన్నారు. గర్భిణులకు పాలిచ్చే విధానంపై సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష బేగం ఏఎన్ఎంలు , గర్భిణులు, బాలింతాలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

జూరాలలో 16 గేట్లు ఎత్తివేత

- జూరాలకు స్వల్పంగా తగ్గిన వరద

నవ తెలంగాణ - ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వద్ద అధికారుల సమాచారం మేరకు.. కర్ణాటక ప్రాంతంలో ఆలుమట్టి నారాయణపూర్ డ్యామ్ నుంచి స్వల్పంగా వరదనీరు తగ్గడంతో జూరాలలో కూడా స్వల్పంగా తగ్గింది. అదే తరుణంలో ఎగువ ప్రాంతం నుంచి జూరాలకు వచ్చి చేరుతున్న వరద నీరు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో ప్రాంతం నుంచి 1 లక్ష36వేల క్యూసెక్కుల నీరు రాగా ప్రాజెక్టులో 16క్రస్ట్ గేట్లు ఎత్తి శ్రీశైలం జలాశయంలోనికి ఒక లక్ష 13వేల 336 నీరు గేట్ల ద్వారా వదులుతున్నారు. 5 టీఎంసీలనీటిమట్టం ఉన్నట్లు జల విద్యుత్ కేంద్రం ద్వారా ఐదు యూనిట్లలో31 వేల 352 క్యూసెక్కుల నీటిని కరెంటు ఉత్పత్తికి వాడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతానికి 317.860 నీటిమట్టం ఉన్నట్టు తెలిపారు. లెఫ్ట్ కెనాల్‌కు 290 రైట్ కెనాల్‌కు185 క్యూసెక్కులు వదులు తున్నారు. ప్రాజెక్టు మొత్తం మీద శ్రీశైలం జలాశయంలోనికి కాలువలకు 1 లక్షల 40 వేల 248 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు.

వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

- సీపీఐ జిల్లా కార్యదర్శి బీ. ఆంజనేయులు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బీ. ఆంజనేయులు కోరారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లాలోని సీపీఐ కార్యాలయంలో పెద్ద బాబు అధ్యక్షతన జిల్లా సమితి సమావేశం నిర్వహి ంచారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ పార్టీ నిర్మాణం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) నాయకత్వాన నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాడటం జరిగిందని అన్నారు. రైతులు వెట్టి చాకిరి, బానిసత్వం నుంచి విముక్తికి కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) నిజాం నవాబుల పాలనను అంతమొందించడానికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేయడం జరిగిందన్నారు. అలాగే కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు రైతుల సమస్యల కోసం పోరాటం చేసి 100 సంవత్సరాలలోకి అడుగుపెట్టనుందని అన్నారు. అధిక వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు, ఇల్లు కూలిన ప్రజలకు ప్రభుత్వం



సహాయం అందించాలని డిమాండ్ చేశారు. సీపీఐ ప్రజల సమస్యల కోసం పనిచేస్తుందని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి పనిచేస్తుందన్నారు. పెట్టు బడిదారుల చేతుల్లో నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు పెద ప్రజలకోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేయాలని కోరారు. దోపిడీ, లంచగొండి తనం పెరిగి ఎంతోమంది ప్రజలు మోసానికి గురై నష్టపో తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని అరికట్ట డానికి ముఖ్యమంత్రి కృషి చేయాలన్నారు. కమ్యూనిస్టు పార్టీలు బలపడినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. జిల్లాలోని పార్టీ, ప్రజా సంఘాలను నిర్మాణం చేయాలని, అందుకోసం జిల్లా సమితి సభ్యులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పెదబాబు, రవి, ఆశన్న గోపాలరావు,ఖాసీం,ప్రవీణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.